


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని చేదించాలి




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 184 పేజీలు - 08 వెల - 05/- శుక్రవారం 03-07-2026


# బిఆర్ఎస్ చేసిన అప్పులపై చర్చకు సిద్ధమే



## చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నాం

## ఇంత జరుగుతున్నా కెసిఆర్ ఎందుకు మాట్లాడరు

## మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

హైదరాబాద్,

బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వం రూ.7.3 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74వేల కోట్ల అప్పు చేసిందన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా. తాము అప్పులు చేయలేదని కేసీఆర్ చెప్పాలి. నేను చెప్పింది అబద్ధమైతే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారు. అది నిజమా కాదా చెప్పాలన్నారు.

ఇలా అప్పులు చేసి, ఎలా తీరుస్తారో ఎందుకు చెప్పలేదన్నారు. ఆ అప్పులను రైతుల నుంచి వసూలు చేస్తారా? ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా?మేం చేసిన ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. నా వద్ద ఉన్న రికార్డులు, కాగితాలు ఇస్తా.. చర్చకు రావాలి. మాజీ మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులను కేసీఆర్ స్వయంగా మీడియాకు చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నామని జూపల్లి అన్నారు. మరోవైపు అప్పులపై చర్చించేందుకు తెలంగాణ భవన్‌కు వస్తానన్న మంత్రి జూపల్లి ఎందుకు రాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన కోసం కేటీఆర్ వేచి చూస్తున్నారని అన్నారు. చర్చకు సవాల్ విసిరిన మంత్రులు తోక ముడిచి పారిపోయారని విమర్శించారు.



## అన్నాడీఎంకేకు భారీ షాక్.. టీవీకేలో చేరిన ఇద్దరు మాజీ మంత్రులు

తమిళనాడులో అన్నాడీఎంకేకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతలు, మాజీ మంత్రులు డాక్టర్ సి. విజయభాస్కర్, ఎం.ఆర్. విజయభాస్కర్ అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలో చేరారు. వీరితో పాటు సుమారు 15,000 మంది మద్దతుదారులు కూడా పార్టీ మారడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.చెన్నై సమీపంలోని మామల్లపురంలో గల ఒక ప్రైవేట్ హోటల్‌లో గురువారం ఈ భారీ చేరికల కార్యక్రమం జరిగింది. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు.



## తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్.. పోలీసుల అదుపులో హరీశ్ రావు

గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పుల అంశాలపై చర్చించేందుకు గన్‌పార్క్‌కు బయల్దేరిన బీఆర్ఎస్ నేత హరీశ్‌రావును తెలంగాణ భవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చర్చకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు.వాహనాన్ని నిలిపివేయడంతో హరీశ్‌రావు కాలినడకన గన్‌పార్క్‌కు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది.

## స్పీడ్ పోస్ట్ లో గంజాయి సరఫరా:సిపి సజ్జనార్

హైదరాబాద్:

దేశవ్యాప్తంగా గంజాయి సరఫరా నెట్ వర్క్ ను ఏర్పాటు చేశారని పోలీస్ కమిషనర్ సిపి సజ్జనార్ తెలిపారు. ఈ గ్యాంగ్ 21 రాష్ట్రాల్లో గంజాయిని డోర్ డెలివరీ కూడా చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. ముంబాయి కేంద్రంగా గంజాయి ముఠా పని చేస్తుందని, ఔషధాల పేరుతో గంజాయి సరఫరా చేస్తున్నారని విమర్శించారు. వాట్సప్, సోషల్ మీడియా ద్వారా గంజాయి ఆర్డర్లు తీసుకుంటారని, స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి ఆర్డర్లు సరఫరా చేస్తున్నారని మండిపడ్డారు. ఈ గంజాయి గ్యాంగ్ కు సత్యం మిశ్రా కింగ్ పిన్ అని సజ్జనార్ తెలియజేశారు. దేశ వ్యాప్తంగా గంజాయి సరఫరా చేస్తున్న సిండికెట్ నెట్ వర్క్ ను పోలీసులు ఛేదించారు.

## సవాల్ చేసి వెనక్కి తగ్గారు..



రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చకు తాము సిద్ధమని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పునరుద్ఘాటించారు. కానీ సవాల్ చేసిన కాంగ్రెస్ మంత్రులే ఇప్పుడు వెనక్కి తగ్గారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్‌రెడ్డి మొదట చర్చకు సవాల్ విసిరారని తెలిపారు. తాము అంగీకరించాక మాట మార్చారని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పి చివరకు గన్‌పార్క్‌కు వెళ్లడం ఎందుకని ప్రశ్నించారు.

వార్త 2లో



## నీట్ రీ-ఎగ్జామ్ ఫలితాలపై ఎన్‌టీఏ కీలక అప్‌డేట్

## ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం.. మంత్రి పొన్నం సవాల్

గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) గన్‌పార్క్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని.. కానీ రాజ్యాంగంలో ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు.





## వాళ్ల డ్రామా చూస్తుంటే బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది

వార్త 2లో

## బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



వార్త 2లో

# సవాల్ చేసి వెనక్కి తగ్గారు..

చర్చకు దమ్ముంటే అసెంబ్లీ పెట్టండి: కేటీఆర్

చర్చకు సవాల్ చేసిన కాంగ్రెస్ నేతలే

వెనక్కి తగ్గారని కేటీఆర్ విమర్శ

హరీశ్‌రావు అరెస్టును ఖండిస్తూ

వెంటనే విడుదల చేయాలని డిమాండ్

అప్పులు, గురుకులాల అంశంపై ప్రత్యేక

అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్

తన లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తానన్న మంత్రి జూపల్లి

హైదరాబాద్,

రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చకు తాము సిద్ధమని బీఆర్‌ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పునరుద్ఘాటించారు. కానీ సవాల్ చేసిన కాంగ్రెస్ మంత్రులే ఇప్పుడు వెనక్కి తగ్గారని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన సీఎం రేవంత్‌రెడ్డి మొదట చర్చకు సవాల్ విసిరారని తెలిపారు. తాము అంగీకరించాక మాట మార్చారని విమర్శించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పి చివరకు గన్‌పార్క్‌కు వెళ్లడం ఎందుకని ప్రశ్నించారు. సవాళ్లు విసిరే ముందు వాటిని నిలబెట్టుకునే ధైర్యం ఉండాలని అన్నారు.గన్‌పార్క్‌కు వెళుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు అడ్డుకుని అరెస్ట్ చేయడాన్ని కేటీఆర్ ఖండించారు. ప్రభుత్వానికి ఏ అంశంపైనా బహిరంగ చర్చ చేపట్టే ధైర్యం లేదని ఆరోపించారు. హరీశ్‌రావు సహా అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల ముందే అన్ని వాస్తవాలు చెప్పాలని భావించినా ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు.రాష్ట్ర అప్పులు, గురుకులాల్లో అవినీతిపై చర్చించేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. స్పీకర్ ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో చర్చకు అవకాశం కల్పించాలని కోరారు. మరోవైపు గన్‌పార్క్ వద్ద మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ తన సవాల్ కేటీఆర్, హరీశ్‌రావులకు కాదని తెలిపారు. నేరుగా కేసీఆర్‌కేనని స్పష్టం చేశారు. తాను చెప్పిన అప్పుల లెక్కలు తప్పని నిరూపిస్తే మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని ప్రకటించారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం..

పీయూష్ గోయల్ కీలక వ్యాఖ్యలు

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరాయన్న గోయల్

99 శాతం చర్చలు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి

టారిఫ్ ప్రయోజనాలపై చట్టపరమైన అంశమే చివరి అడ్డంకి అని వెల్లడి

చైనా, ఆగ్నేయాసియా దేశాల కన్నా భారత్‌కు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం

హైదరాబాద్,



భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ దాదాపు 99 శాతం పూర్తయిందని, కేవలం ఒకే ఒక్క కీలక అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా మార్కెట్‌లో ప్రాంతీయ పోటీదారుల కంటే భారత్‌కు విశేష ప్రాధాన్యత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు.గురువారం ఢిల్లీలో నిర్వహించిన 'ఇండో-జపాన్ స్ట్రాటజిక్ డైలాగ్' కార్యక్రమంలో పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఈ ఒప్పందం ఇరు దేశాలకూ అత్యంత న్యాయబద్ధంగా, సమతుల్యంగా ఉంటుందని ఆయన అభివర్ణించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, భారత్‌కు సుంకాల పరంగా లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించడమే ప్రస్తుతం మిగిలి ఉన్న ఆ ఒక శాతం అడ్డంకి అని ఆయన వివరించారు. తయారీ రంగంలో ప్రధాన పోటీదారులైన చైనా, ఆగ్నేయాసియా దేశాల కంటే భారత్‌కు మెరుగైన ప్రాధాన్యత లభించాలని కోరుతున్నామని, దీనిపై అమెరికా సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం చురుగ్గా కృషి చేస్తోందని తెలిపారు.2025 ప్రారంభంలో ఈ సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ముసాయిదాను ఇరు దేశాలు ప్రకటించాయి. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ సైతం ఈ ఒప్పందం తుది దశకు చేరుకుందని, కేవలం ఒక శాతం మాత్రమే పెండింగ్‌లో ఉందని ఇటీవల వ్యాఖ్యానించారు. జూలై 24న అమెరికా తాత్కాలిక టారిఫ్ చర్యల గడువు ముగియనున్న నేపథ్యంలో, ఆలోపే తొలి విడత ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

# ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం.. మంత్రి పొన్నం సవాల్

హైదరాబాద్,,

గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈరోజు(సోమవారం) గన్‌పార్క్ వద్ద మీడియాతో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని.. కానీ రాజ్యాంగంలో ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలని అన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామని పేర్కొన్నారు.

అవినీతిని నిరూపిస్తే రాజీనామా చేస్తాం..

'గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా?. టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా..? రూ.5వేల కోట్లా..?. బీఆర్‌ఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు. ఆధారాలతో రండి మేము చర్చకు సిద్ధం. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే.. ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం. మేము పిరికివాళ్లం కాదు. ఎవరితో పడితే వారితో చర్చకు రాము. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలి. లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుంది. బీఆర్‌ఎస్ నేత ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి. ఆయన అవినీతి చేసి ఉండొచ్చు.. ఆర్‌ఎస్పీకి మేం సమాధానం చెప్పం. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బంది పడొద్దు' అని మంత్రి పొన్నం ప్రభాకర్ హెచ్చరించారు.

# నీట్ రీ-ఎగ్జామ్ ఫలితాలపై ఎన్‌టీఏ కీలక అప్‌డేట్

నీట్ రీ-ఎగ్జామ్ ఫలితాలు జులై 20లోపు విడుదల

ప్రొవిజనల్ ఆన్సర్ కీపై 10 వేల అభ్యంతరాలు

అభ్యంతరాల పరిశీలన తర్వాత తుది ఫలితాల ప్రకటన

ఎంబీబీఎస్ విద్యా సంవత్సరం ఆలస్యం కాదని ఎన్‌టీఏ స్పష్టీకరణ

హైదరాబాద్,,

నీట్-యూజీ రీ-ఎగ్జామ్ ఫలితాలను జులై 20లోపు ప్రకటిస్తామని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) వెల్లడించింది. ప్రశ్నాపత్రం లీక్ ఆరోపణలతో మే 3న నిర్వహించిన పరీక్షను రద్దు చేసిన తర్వాత జూన్ 21న మళ్లీ పరీక్ష నిర్వహించారు. ఫలితాల విడుదల కోసం వేగంగా ప్రక్రియ కొనసాగుతోందని ఎన్‌టీఏ సీనియర్ అధికారి తెలిపారు. అయితే ఫలితాల కచ్చితమైన తేదీని ఇప్పుడే వెల్లడించలేదు. ఎంబీబీఎస్ విద్యా సంవత్సరం ఆలస్యం కాదని మాత్రం స్పష్టం చేశారు.జూన్ 25న ప్రొవిజనల్ ఆన్సర్ కీ విడుదల చేయగా, అభ్యర్థులకు జూన్ 28 వరకు అభ్యంతరాలు తెలిపే అవకాశం ఇచ్చారు. మొత్తం సుమారు 10 వేల అభ్యంతరాలు వచ్చినట్లు ఎన్‌టీఏ తెలిపింది. ఒక్కో అభ్యంతరాన్ని విడివిడిగా పరిశీలించి, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు. ఒక్కో ప్రశ్నకు రూ.200 ఫీజు వసూలు చేస్తారని, అభ్యంతరం సరైందని తేలితే ఆ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని వెల్లడించారు.ఫలితాల అనంతరం 15 శాతం ఆల్ ఇండియా కోటా, ఎయిమ్స్, జిప్‌మర్, కేంద్ర, డీమ్డ్ యూనివర్సిటీల కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను మెడికల్ కౌన్సెలింగ్ కమిటీ (ఎంసీసీ) విడుదల చేయనుంది. రాష్ట్రాలు తమ 85 శాతం స్టేట్ కోటా కౌన్సెలింగ్‌ను విడిగా నిర్వహిస్తాయి. కౌన్సెలింగ్ పూర్తయిన వెంటనే గత ఏడాదిలాగే ఈ ఏడాది కూడా ఎంబీబీఎస్ తొలి సంవత్సరం విద్యా తరగతులు సమయానికే ప్రారంభమవుతాయని ఎన్‌టీఏ అధికారులు తెలిపారు.

# బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చడం లేదని ఆరోపణ

కవితతో పాటు పలువురు కార్యకర్తలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

హైదరాబాద్,,

తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్‌ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసుకుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చడం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నా యి. అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# వాళ్ల డ్రామా చూస్తుంటే బిగ్ బాస్ షో చూస్తున్నట్టుంది

గురుకుల టెండర్లపై కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య సవాళ్ల పర్వం

గన్ పార్క్ వద్ద బహిరంగ చర్చకు కాంగ్రెస్ మంత్రుల పిలుపు

బయలుదేరిన బీఆర్‌ఎస్ నేతలను మార్గమధ్యంలో అడ్డుకున్న పోలీసులు

ఇదంతా బిగ్ బాస్ షో అంటూ బీజేపీ నేత బండి సంజయ్ విమర్శ

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్‌ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది.ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారు.



# అన్నాడీఎంకేకు భారీ షాక్.. టీవీకేలో చేరిన ఇద్దరు మాజీ మంత్రులు

15,000 మంది అనుచరులతో పార్టీలో చేరిన సి. విజయభాస్కర్, ఎం.ఆర్. విజయభాస్కర్

అన్నాడీఎంకే నాయకత్వంపై అసంతృప్తితోనే ఈ నిర్ణయమని ప్రకటన

ఇది ట్రైలర్ మాత్రమేనని, మరిన్ని చేరికలు ఉంటాయని విజయభాస్కర్ వ్యాఖ్య

పలువురు మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా స్థాయి నేతలు కూడా టీవీకేలో చేరిక

హైదరాబాద్,,

తమిళనాడులో అన్నాడీఎంకేకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీకి చెందిన కీలక నేతలు, మాజీ మంత్రులు డాక్టర్ సి. విజయభాస్కర్, ఎం.ఆర్. విజయభాస్కర్ అధికార తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీలో చేరారు. వీరితో పాటు సుమారు 15,000 మంది మద్దతుదారులు కూడా పార్టీ మారడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది.చెన్నై సమీపంలోని మామల్లపురంలో గల ఒక ప్రైవేట్ హోటల్‌లో గురువారం ఈ భారీ చేరికల కార్యక్రమం జరిగింది. టీవీకే ప్రధాన కార్యదర్శి ఎన్. ఆనంద్ ఈ కార్యక్రమానికి నేతృత్వం వహించారు. మంత్రి ఆధవ్ అర్జున కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అన్నాడీఎంకే నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితోనే తాము పార్టీ మారుతున్నట్లు మాజీ మంత్రులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సి. విజయభాస్కర్ మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు మరియు తర్వాత కూడా టీవీకేతో పొత్తు పెట్టుకోవాలని తాము పార్టీ అధిష్ఠానానికి పలుమార్లు సూచించినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంజీఆర్ సిద్ధాంతాలకు విరుద్ధంగా డీఎంకేతో పొత్తుకు ప్రయత్నిస్తుండటంతో తాము పార్టీలో ఇమడలేకపోయామని తెలిపారు. ప్రజల్లో అపారమైన విశ్వాసం నింపిన విజయ్ నాయకత్వంలోని టీవీకేలో చేరడమే సముచితమైన నిర్ణయమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన అతిపెద్ద చేరికల్లో ఇది ఒకటి. ఈ ఇద్దరు మాజీ మంత్రులతో పాటు మరో మాజీ మంత్రి ఎస్. వలర్మతి, ఎం.ఎస్.ఎం. ఆనందన్, పలువురు మాజీ ఎమ్మెల్యేలు, 208 మంది యూనియన్ కార్యదర్శులు కూడా టీవీకేలో చేరారు. కరూర్, పుదుకోట్టై జిల్లాల నుంచి సుమారు 200 బస్సులు, 600 కార్లలో భారీ సంఖ్యలో మద్దతుదారులు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ చేరికలు కేవలం 'ట్రైలర్' మాత్రమేనని, రాబోయే ఎన్నికల్లో టీవీకే వంద శాతం విజయం సాధిస్తుందని విజయభాస్కర్ ధీమా వ్యక్తం చేశారు.

# తెలంగాణ భవన్ వద్ద హైటెన్షన్.. పోలీసుల అదుపులో హరీశ్ రావు

గన్‌పార్క్‌కు వెళ్తుండగా తెలంగాణ భవన్ వద్ద హరీశ్‌రావును అడ్డుకున్న పోలీసులు

బీఆర్‌ఎస్ కార్యకర్తలు, పోలీసుల మధ్య తోపులాట జరగడంతో ఉద్రిక్తత

కారు దిగి నడుచుకుంటూ వెళ్లే ప్రయత్నం చేసిన హరీశ్‌రావును అదుపులోకి తీసుకున్న పోలీసులు

గురుకులాల అవినీతి, రాష్ట్ర అప్పులపై చర్చకు మంత్రులు సవాల్

చర్చ నుంచి పారిపోవద్దని మంత్రులకు హరీశ్‌రావు ప్రతిసవాల్

గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పుల అంశాలపై చర్చించేందుకు గన్‌పార్క్‌కు బయల్దేరిన బీఆర్‌ఎస్ నేత హరీశ్‌రావును తెలంగాణ భవన్ వద్ద పోలీసులు అడ్డుకున్నారు. అనుమతి లేదని ముందుకు వెళ్లనివ్వలేదు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్‌ఎస్ కార్యకర్తలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. చర్చకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని హరీశ్‌రావు ప్రశ్నించారు.వాహనాన్ని నిలిపివేయడంతో హరీశ్‌రావు కాలినడకన గన్‌పార్క్‌కు వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. ఈ తొక్కిసలాటలో హరీశ్‌రావు కిందపడిపోయారు. అనంతరం పోలీసులు ఆయన్ను, పలువురు బీఆర్‌ఎస్ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. తమ నేతను అడ్డుకోవడంపై బీఆర్‌ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.గురుకులాల్లో అవినీతి, రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు రావాలని మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్.. బీఆర్‌ఎస్ నేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌లకు సవాల్ విసిరారు. గన్‌పార్క్ వద్ద తాము సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. దీన్ని స్వీకరించిన హరీశ్‌రావు, తామే అక్కడికి వస్తున్నామని చెప్పారు. చర్చ నుంచి పారిపోవద్దని మంత్రులకు సవాల్ విసురుతూ తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే అనుమతి లేకపోవడంతో పోలీసులు ఆయన్ను గన్‌పార్క్‌కు వెళ్లనీయకుండా అదుపులోకి తీసుకున్నారు.



# ఆకాశంలో ఎరువుల ధరలు వ్యవసాయంకష్టం అంటున్న రైతన్నలు



దొర్నిపాడు జులై2పల్లె వెలుగు న్యూస్ వ్యవసాయం చేయాలంటే గత 30 సంవత్సరాల క్రితం రైతులు ఆసక్తితో వరి, జొన్న పత్తి ,సెనగ వంటి పంటలను ఆసక్తితో ఆనందంగా సాగు చేసేవారు అయితే ప్రస్తుతం ఎరువుల ధరలు ఆకాశాన్ని అంటడంతో వ్యవసాయం చేయడం కష్టం అంటున్నారు రైతన్నలు, ఎరువుల ధరలకు తగ్గట్టుగ ఆనాడు పండించినపంటలకు గిట్టుబాటు ధరలు ఉండేవి వ్యవసాయం గిట్టబాటుగఉండడంతో పొలాలు ఉన్న రైతులు వ్యసాయం పై మక్కువ చూపేవారు, ఐతే ప్రస్తుతంఏఎరువు బస్తా తీసుకున్న ఒకటి రెండు రకాలు తప్పమిగతా ఎరువులబస్తా 2వేల రూపాయలు ఉంది,ఎరువు ధరలు భగ్గుమంటు ఒక్కసారిగ అమాంతంగా పెరగడంతో రైతులకు సాగు కష్టాలు మొదలైనాయి అని చెప్పవచ్చు. మండలంలో చాలా మంది రైతులు ఎరువుల ధరలు చూసి సాగు చేయలేకకౌలుకుఇచుకుంటున్నారు80శాతం మంది రైతులు భూములను కౌలుకు తసుకొని సాగు చేస్తున్నరైతు లఅందరూ అప్పులు చేసి వడ్డీలకు తెచ్చుకొని సాగు చేసేవారే ,మూలిగే నక్కపై కొబ్బరి బొండం పండట్టుగా రైతుల నడ్డి విరిచేసింది, ప్రభుత్వం స్పందించి ఎరువుల ధరలను తగ్గించి వ్యవసాయం చేసే రైతులకు సహకారంగా ఉంటూ రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని మండల రైతులు కోరుతున్నారు

# ఐటీడీపి సభ్యులకు సన్మానం చేసిన ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి..


గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలంలో ఎస్ ఐ ఆర్



కార్యక్రమంలో భాగంగా మండలానికి విచ్చేసిన ఎమ్మెల్యే మే నెలలో మహానాడు కార్యక్రమం లో మండలన్ని అన్ని విధాలా మొదటి స్థానంలో నిలిపిన ఐటీడీపి టీం వారిని మండల నాయకుల ఆధ్వర్యంలో సన్మానించటం జరిగినిది.ఐటీడీపి మండల అధ్యక్షులు బివిఎన్ రాజు, గని ఐటీడీపి అధ్యక్షులు మలిగే విజయ్, బొల్లవరం అధ్యక్షులు బద్దు నాయక్, దుర్వేసి అధ్యక్షులు రాజశేఖర్, బూత్ ఇంచార్జిలు మానోహార్, దొరస్వామి లను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దిలీప్ రెడ్డి గారు,సింగల్ విండో చైర్మన్ దేశం సత్యనారాయణ రెడ్డి గారు, గని నాయకులు వంగాల మురళి మోహన్ రెడ్డి గారు, ఎర్రగుంట్ల హర్షవర్ధన్ గారు,మహిళ నాయకురాలు సుభద్రమ్మ గారు, వడ్డు లక్ష్మి దేవి గారి మరియు నాయకులు పాల్గొన్నారు.

## అడుగంటిన తుంగభద్ర డ్యాం.. రైతులకు నీటిపై నిరాశ"

- తుంగభద్ర జలాశయంలో నీటి కొరత.. ప్రస్తుతం సాగునీటి విడుదల లేదు
- వర్షాభావం ప్రభావం.. తుంగభద్ర నుంచి సాగునీటి విడుదలకు బ్రేక్



హోళగుంద పల్లె వెలుగు జులై :02 తుంగభద్ర జలాశయ పరిధిలో ప్రస్తుతం తగినంత వర్షపాతం నమోదు కాకపోవడంతో జలాశయంలో నీటి నిల్వలు ఆశించిన స్థాయిలో లేవని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కుడి, ఎడమ కాలువల ద్వారా సాగునీటిని విడుదల చేయడం ప్రస్తుతం సాధ్యం కాదని స్పష్టం చేశారు.

ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ప్రస్తుతం జలాశయంలో ఉన్న నీటిని తాగునీటి అవసరాల కోసం మాత్రమే వినియోగించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ పరిస్థితిని రైతులు అర్థం చేసుకుని నీటిపారుదల శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో తగినంత వర్షపాతం కురిసి జలాశయంలో నీటి నిల్వలు పెరిగితే, నీటిపారుదల సలహా కమిటీ సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించిన అనంతరం పంటలకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరికి 125 రోజుల పని దినాలు



మహానంది,పల్లె వెలుగు గ్రామాల్లో ప్రతి ఒక్కరికి ఏటా 125 రోజులు పనికల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికాసిత్ భారత్ జి రాంజీ పథకాన్ని తీసుకొచ్చాయని ఏపీవో మల్లికార్జున, గోపవరం సొసైటీ చైర్మన్ గంగవరపు ఉమామహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో ఉపాధి కూలీలతో వికాసిత్ భారత్ జి రాంజీ పథకాన్ని ప్రారంభించారు. ఇకనుంచి వేతనాల్లో చెల్లింపుల్లో జాపం ఉండదు అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాన్ని చేదించాలి

మహానంది, పల్లె వెలుగు ప్రతి విద్యార్థి పట్టుదలతో









చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అచార్య ఎన్జీ రంగా యూనివర్సిటీ డీన్ ఆఫ్ స్టూడెంట్ ఆఫేర్స్ డాక్టర్ సంపత్ కూమార్ ఆకాంక్షించారు. గురువారం మహానంది ఫారంలోని అచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాలలో హాస్టల్, కళాశాల దినోత్సవాన్ని అసోసియేట్ డీన్ డాక్టర్ సీహెచ్ శ్యామ్ రాజ్ నాయక్ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాంతీయ పరిశోధన స్థానం ఏడిఆర్ డాక్టర్ వి. జయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. దేశం వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధిస్తేనే సుసంపన్నంగా ఉంటుందని, ఈ దిశగా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేయాలన్నారు. మహానంది వ్యవసాయ కళాశాలకు అన్ని వసతులు కల్పిస్తామన్నారు. అదనపు తరగతి గదులు, సిబ్బంది క్వార్టర్స్, ఎగ్జామ్ హాల్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. కళాశాలలో కావలసిన వసతులపై నివేదికలు పంపాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. విద్యార్థులకు నిర్వహించిన క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ. వీరయ్య, డాక్టర్ జాన్సన్, డాక్టర్ విజయ భాస్కర్, డాక్టర్ శ్రీ విక్రమ రెడ్డి, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అబల పాలిట ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే బుడ్డా

*ఆపదలు అందరికీ వస్తాయి. అయ్యో! పాపం! అంటారే తప్ప ఆదుకునేందుకు ముందుకు రారు. ఇలా ఆపదలు వచ్చిన సమయంలో ఏ కొద్దిమందో వారి పట్ల జాలి చూపిస్తారు. ఆర్థికంగా వారిని ఆదుకొని, ఆపదల నుండి గట్టెక్కిస్తారు. ఆ కొద్దిమందిలో శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఒకరు. ఓ నిరుపేద కుటుంబం కష్టకాలంలో ఉన్న సమయంలో ఆ కుటుంబం పట్ల కరుణ చూపి ఆపద్బాంధవుడిలా నిలిచారు బుడ్డా రాజశేఖర్ రెడ్డి. ఇందుకు సంబంధించి వివరాలలోకి వెళితే...*



బండి ఆత్మకూరు నంది పత్రిక జూలై 2 : శ్రీశైలం నియోజకవర్గం లోని ఆత్మకూరు మండలం నల్ల కాలువ గ్రామానికి చెందిన అమరం మనిషా అనే నిరుపేద మహిళ ఓ బిడ్డకు జన్మనిచ్చింది. పుట్టిన బిడ్డ అనారోగ్య సమస్యతో ఈ లోకంలోకి అడుగుపెట్టింది. పుట్టుకతోనే తక్కువ బరువు, దానికి తోడు గుండె ఊపిరితిత్తులు పూర్తిగా అభివృద్ధి చెందకపోవడంతో, ఆ పసికూన ఊపిరి తీసుకోవడానికి అవస్థలు పడుతూ, గుంటూరు జిల్లా నరసరావుపేట లోని లైఫ్ లైన్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ ఉంది. మెరుగైన చికిత్స కోసం ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆ కుటుంబం తలడిల్లిపోయింది. పుట్టిన బిడ్డ కళ్ళముందే ప్రాణాపాయ స్థితిలో అవస్థలు పడుతూ ఉంటే ఆ తల్లి గుండె విలవిలలాడిపోయింది. ఇలాంటి పరిస్థితులలో తమ కన్న బిడ్డను కాపాడాలంటూ ఆ కుటుంబం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని ఆశ్రయించి ఆదుకోవాలని అభ్యర్థించింది. ఆ అబల పరిస్థితిని దీనావస్థను చూసి ఎమ్మెల్యే బుడ్డా చలించిపోయి తక్షణమే స్పందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అత్యవసరంగా ఆ పసి కూనకు వైద్యం అందేలా చర్యలు తీసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి, ఆ పసికూనకు వైద్య చికిత్సల నిమిత్తం 3,01,192 రూపాయల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. చికిత్సల నిమిత్తం అయ్యే



ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని లెటర్ అఫ్ కమిట్మెంట్ ( ఎల్ ఓ సి) ద్వారా నిధులు మంజూరు చేయించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తక్షణమే స్పందించి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించడంతో ప్రస్తుతం ఆ పసికూనకు మెరుగైన వైద్యం అందుతూ ఉంది. ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించి తమ బిడ్డను ప్రాణాపాయ స్థితి నుండి బయటపడేలా చేసి, తమ బిడ్డకు పునర్జన్మ ప్రసాదించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఆ నిరుపేద కుటుంబం కన్నీటి కృతజ్ఞతలను అర్పిస్తున్నారు. ఆపద కాలంలో పార్టీల ప్రమేయం లేకుండా, ఎవరైనా వ్యక్తులు తన వద్దకు వస్తే ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుంటానని చెబుతూ ఉన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాటలకు నిదర్శనం. అబల పాలిట ఆపద్బాంధవుడిలా నిలచి ఆదుకున్న ఈ సంఘటన సాక్షి భూతంగా నిలుస్తూ ఉంది.

# శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్‌లో ముమ్మరంగా రోడ్డు పనులు!

- కమిషనర్ చల్లా ఓబులేసు చొరవపై కాలనీ వాసుల హర్షం
- అర్జీ ఇచ్చిన రెండ్రోజుల్లోనే స్పందన.. సమస్యల పరిష్కారానికి హామీ

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో స్థానిక శ్రీ గోడల



ఆంజనేయ స్వామి నగర్ కాలనీలో ఎన్నాళ్లో ఎదురుచూస్తున్న రోడ్డు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. కాలనీ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై మున్సిపల్ కమిషనర్ శ్రీ చల్లా ఓబులేసు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడం పట్ల స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



**రెండ్రోజుల్లోనే స్పందన.. అధికారులకు ఆదేశాలు!**

గత రెండు రోజుల క్రితం కాలనీ వాసులంతా కలిసి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ చల్లా ఓబులేసు గారికి ఒక అర్జీని సమర్పించారు. కాలనీలో రోడ్ల దెబ్బతిని ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా, కాలనీ వాసుల కష్టాలను స్వయంగా పరిగణనలోకి తీసుకుని, వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కమిషనర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు ఈరోజు నుంచే రోడ్డు నిర్మాణ పనులను ముమ్మరంగా మొదలుపెట్టారు.

**కుక్కల బెడదకు చెక్.. వీధి దీపాల ఏర్పాటుకు హామీ!**

రోడ్డు పనులతో పాటు కాలనీలో తీవ్రంగా ఉన్న మరికొన్ని సమస్యలను కూడా కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా, వాటికి కూడా తక్షణ పరిష్కారం లభించింది. కుక్కల బెడద నివారణ: కాలనీలో కుక్కల సంచారం ఎక్కువగా ఉండి ఇబ్బంది పెడుతున్నాయని చెప్పిన వెంటనే, మున్సిపల్ సిబ్బంది రంగంలోకి దిగి ఆ సమస్యను పరిష్కరించారు. వీధి లైట్ల ఏర్పాటు: కాలనీలో చీకటి సమస్యను తొలగించేందుకు, ఈ వారంలోనే వీధి లైట్ల (స్ట్రీట్ లైట్స్) ఏర్పాటు పనులను కూడా ప్రారంభిస్తామని కమిషనర్ గారు కాలనీ వాసులకు నమ్మకమైన హామీ ఇచ్చారు. కమిషనర్‌కు కాలనీ వాసుల కృతజ్ఞతలు సమస్యను విన్నవించిన వెంటనే మెరుపు వేగంతో స్పందించి, పనులు ప్రారంభించేలా చేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీ చల్లా ఓబులేసు గారికి శ్రీ గోడల ఆంజనేయ స్వామి నగర్ కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజా సమస్యల పట్ల ఇంతటి నిబద్ధతతో పనిచేసే అధికారి ఉండటం తమ కాలనీ వాసుల అదృష్టమని కొనియాడారు.

# కర్నూలు జీజీహెచ్‌లో సూపరింటెండెంట్ ఆకస్మిక తనిఖీ

- అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి: డాక్టర్ కె. వెంకటేశ్వర్లు
- రోగులకు నాణ్యమైన సేవలు అందించడమే లక్ష్యం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల (++ఎ)లో రోగులకు మెరుగైన వసతులు కల్పించడమే ధ్యేయంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు గురువారం పలు విభాగాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పర్యవేక్షించి, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.

డైట్ విభాగం ఆధునీకరణ.. తనిఖీల్లో భాగంగా మొదట ఆసుపత్రిలోని డైట్ (ఐఅవ్) విభాగంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను సూపరింటెండెంట్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు అందించే ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. డైట్ విభాగానికి సంబంధించిన ఆధునీకరణ పనులను అత్యంత వేగంగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను, సిబ్బందిని ఆదేశించారు.

**పారిశుధ్యానికి ప్రథమ ప్రాధాన్యం..**

అనంతరం వివిధ వార్డుల్లో రోగుల సౌకర్యార్థం పునర్నిర్మిస్తున్న బాత్‌రూమ్ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఇతర ఇన్ఫెక్షన్లు సోకకుండా ఉండాలంటే పారిశుధ్యం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. వార్డుల్లోని వాష్ రూమ్‌లను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు:**

ఈ ఆకస్మిక తనిఖీల్లో సూపరింటెండెంట్‌తో పాటు సి.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ పి. పద్మజ, డిప్యూటీ సి.ఎస్.ఆర్.ఎం.ఓ డాక్టర్ వి. పద్మజ, డాక్టర్ వెంకటరమణ, అసోసియట్ ప్రొఫెసర్ డాక్టర్ రామాంజనేయులు మరియు ఆసుపత్రి ఇతర ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో 'వికసిత్ భారత్ - జీ రామ్ జీ' పథకం ప్రారంభం

- జిల్లా స్థాయిలో భూమి పూజ చేసిన ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కార్యక్రమం వీక్షణం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో మండల కేంద్రమైన వెల్దుర్తిలో ప్రతిష్టాత్మక "వికసిత్ భారత్ – జీ రామ్ జీ" (ఎదీ-+ =ూవీ +) పథకాన్ని జిల్లా స్థాయిలో అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, మరియు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం బాబు హాజరై, పథకం పనులకు భూమి పూజ చేసి ఘనంగా ప్రారంభించారు. అనంతరం వెల్దుర్తి ఎంపిడిఓ (వీణూ) కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామీణాభివృద్ధిలో ఈ పథకం కీలక పాత్ర పోషించనుందని, ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాతీయ స్థాయి ప్రారంభోత్సవ వీక్షణం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సంయుక్తంగా తిరుపతి జిల్లా ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లి గ్రామంలో జాతీయ స్థాయిలో ఈ 'వికసిత్ భారత్ – జీ రామ్ జీ' పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు.

వెల్దుర్తి ఎంపిడిఓ కార్యాలయం నుండి ఈ ప్రత్యక్ష ప్రసార (లైవ్) కార్యక్రమాన్ని ఎంపీ బస్తిపాటి నాగరాజు, కలెక్టర్ డా. ఏ. సిరి, ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబులు అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ, డిజిటైజేషన్ వేగవంతం చేయాలి

- లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయకుంటే కఠిన చర్యలు
- నిర్లక్ష్యం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు
- జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు సంబంధించిన డిజిటైజేషన్, పెండింగ్ మ్యాపింగ్ ప్రక్రియను ఎలాంటి అలసత్వం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు. ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని వారిపై కఠిన చర్యలు తప్పవని ఆమె స్పష్టం చేశారు. గురువారం ఉదయం జిల్లాలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై ఈఆర్వోలు, ఏఈఆర్ఓలతో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 'బుక్ ఏ కాల్' ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి బి.ఎల్.ఓ (దీూా) కి కంట్రోల్ రూమ్ ద్వారా ఫోన్ చేసి, నిన్నటి వరకు వచ్చిన అన్ని కాల్స్ యొక్క పెండెన్సీని ఈరోజు రాత్రికి ఖచ్చితంగా 'జీరో' చేయాలన్నారు.

వెనుకబడిన అధికారులకు వివరణ కోరుతూ ఆదేశాలు డిజిటైజేషన్ ప్రక్రియలో వెనుకబడిన ఆదోని, కర్నూలు, పాణ్యం ఏఈఆర్ఓలను (ూాజు=ాం) వివరణ సమర్పించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. నిర్దేశించిన 9% నుండి 10% టార్గెట్‌ను తక్షణమే రీచ్ అవ్వాలని, మ్యాపింగ్ శాతాన్ని పూర్తిచేయాలని స్పష్టం చేశారు.

పోలింగ్ స్టేషన్ల వారీగా గడువులు విధింపు:

10% కన్నా తక్కువ ప్రగతి ఉన్న 71 పోలింగ్ స్టేషన్ల పనితీరును ఈరోజు సాయంత్రానికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలి.

10 నుండి 20% లోపు ప్రగతి ఉన్న పోలింగ్ స్టేషన్ల ప్రక్రియను రేపు సాయంత్రానికి పూర్తిగా క్లియర్ చేయాలి.

ప్రతి అధికారి తమ పరిధిలోని ఏఈఆర్ఓలు, సూపర్‌వైజర్లు, బిఎల్ఓలతో ప్రతిరోజూ ఉదయాన్నే టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పనితీరును పర్యవేక్షించాలి.

ఇంటింటికీ వెళ్లి వివరాల సేకరణ తప్పనిసరి బిఎల్ఓలు ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో తప్పనిసరిగా ఇళ్లకు వెళ్లి (హౌస్ టు హౌస్ విజిట్) ఫారాలు సేకరించాలని, దీనివల్ల డిజిటలైజేషన్‌తో పాటు మ్యాపింగ్ ప్రక్రియ కూడా వేగవంతం అవుతుందని కలెక్టర్ సూచించారు. రాబోయే భారత ఎన్నికల సంఘం (జుజ×) వీడియో కాన్ఫరెన్స్ నాటికి కర్నూలు జిల్లాను రాష్ట్రంలో మొదటి 4–5 స్థానాల్లో నిలబెట్టేలా అధికారులు రాత్రి పగలు శ్రమించి లక్ష్యాలను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మండలాల వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో జిల్లాలోని ఈఆర్వోలు, ఏఈఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మహానంది మండలంలో ఈనెల 03 న 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'.

*'వన్ మంత్ - ఫోర్ విజిట్' కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రీవెన్స్ స్వీకరణ.*



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లా పరిపాలన చేపట్టిన "వన్ మంత్ – ఫోర్ విజిట్" కార్యక్రమంలో భాగంగా ఈ నెల 03వ తేదీన మహానంది మండలంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహానంది మండలంలోని కమ్మ సత్రం హాల్‌లో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. మహానంది మండల ప్రజలకు సంబంధించిన సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి అధికారులు హాజరై ప్రజల సమస్యలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు. మహానంది మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు, వినతులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# శెహభాష్ ..లోకేష్

- విద్యా శాఖ మంత్రిగా లోకేష్ పనితీరుకు రాష్ట్రపతి ప్రశంసలు.
- విద్యాశాఖలో సంస్కరణలు కొనసాగించాలని సూచన.
- యువతలో స్ఫూర్తి నింపేలా లోకేష్ ప్రసంగించారని అభినందించిన రాష్ట్రపతి



పల్లె వెలుగు న్యూఢిల్లీ. విద్యాశాఖ మంత్రిగా దేశానికే ఆదర్శంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోసం కృషి చేస్తూ, ఎన్నో సంస్కరణలు విజయవంతంగా అమలు చేస్తున్న నారా లోకేష్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభినందించారు. ఈ సంస్కరణలు కొనసాగాలని సూచించారు. అనంతపురంలోని ఏపీ సెంట్రల్ యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవానికి హాజరై తిరిగి వెళుతున్నప్పుడు రాష్ట్రపతికి వీడ్కోలు పలికేందుకు హెలికాప్టర్ వరకు మంత్రి లోకేష్ వెళ్లారు. తన దగ్గరకు మంత్రిని పిలిచిన రాష్ట్రపతి.. ఏపీలో విద్యాసంస్కరణలు, విద్యా వ్యవస్థలో తీసుకొచ్చిన మార్పులు చాలా బాగున్నాయని అభినందించారు. వీటిని కొనసాగించాలని సూచించారు. విద్యార్థులు కేంద్రంగా సాగుతున్న విద్యా వ్యవస్థ మార్పులు వారికి బంగారు భవిష్యత్తుకు మార్గం వేస్తాయన్నారు. స్నాతకోత్సవంలో మంత్రి నారా లోకేష్ ప్రసంగం స్ఫూర్తివంతంగా సాగిందని రాష్ట్రపతి అభినందించారు. సభకు హాజరైన గ్రాడ్యుయేట్స్‌కు మంచి సందేశం ఇచ్చారని ప్రశంసించారు.

# అనుముతుల్లేకుండా నిర్వహిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల పట్టణంలోని స్థానిక బొమ్మలసత్రం ఎస్పీవై రెడ్డి కాలనీలో ఉన్నటువంటి నల్లమలై ప్రైవేట్ పాఠశాలను పాత ప్రదేశంలో కాకుండా నూతనంగా



స్థానిక బొమ్మలసత్రంలోని ద్వారకామయి కమర్షియల్ కాంప్లెక్స్ లో మూడవ ఫ్లోర్ లో రేకుల షెడ్లు వేసి ఏర్పాట్లు చేసిన సమస్యలపై, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్వపు స్థానంలోనే కొనసాగించాలని కోరుతూ నేడు నంద్యాల డీఈఓ కార్యాలయంలో ఎడి సుధాకర్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డి ఈ ఓ స్పందించి చర్యలు తీసుకోవాలని జీవో నెంబర్.1 ప్రకారం ఎలాంటి అనుమతులు , వసతులు లేకున్నా , ద్వారకామయి కాంప్లెక్స్ లోని మూడవ అంతస్థులో రేకుల షెడ్లు వేసి డేడ రెసిడెన్సియల్ స్కూల్ ను నిర్వహిస్తున్న నల్లమలై ప్రైవేట్ పాఠశాలను లీజుకు తీసుకున్న మురళి గౌడ్ విద్యాశాఖ అధికారులు పూర్వపు స్థానంలోనే నల్లమలై పాఠశాలను కొనసాగించాలని అన్నారు. ఇలాంటి కమర్షియల్ కాంప్లెక్స్ లలో , రేకుల షెడ్లలో నిర్వహించడానికి అనుమతులిస్తే ఆందోళనలు నిర్వహిస్తామని తెలిపారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



నంద్యాల . జూలై 02 . (పల్లె వెలుగు ):అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, నంద్యాల నగరంలోని, లలితా నగర్ సమీపంలో గల, శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూలు నందు అల్లూరి సీతారామరాజు జయంతిని కార్యక్రమాన్ని ఘనంగా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా కన్వీనర్ లక్ష్మీనరసింహ మాట్లాడుతూ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితంలోని ముఖ్య ఘట్టాలను, మరియు సీతారామరాజు ని మనం ఎందుకు ఆదర్శంగా తీసుకోవాలి ? ఆయననుండి మనం ఏం నేర్చుకోవాలి ? నడవడిక ఎలా ఉండాలి ? అనే అంశాల మీద ప్రసంగించడం జరిగింది. ఇలాంటి గొప్ప నాయకుల జీవిత గాథలను మనమందరం ఆదర్శంగా తీసుకొని, అఖండ భారత్ దిశగా అడుగులు వేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల నగర కన్వీనర్ మనేష్ నాయుడు, పార్థ పలువురు పాల్గొన్నారు.

# ఇన్చార్జి నియామకంలో నిర్లక్ష్యం

**కలెక్టర్ గారూ! చర్యలు తీసుకోండి**

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 2: బండి ఆత్మకూరు మండలానికి ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో నియామకంలో జిల్లా అధికారులు ప్రదర్శిస్తున్నారు. ఇక్కడ డిప్యూటీ ఎంపీడీవోగా పనిచేస్తున్న అన్నం పురుషోత్తం గత నెల 11వ తేదీన అనారోగ్య కారణంగా సెలవులో వెళ్లిపోయారు. తాను సెలవులో వెళ్ళిపోతున్నట్లు జిల్లా ఇన్చార్జి డిపిఓ కు సెలవు లేఖను సమర్పించి వెళ్లిపోయారు. డిప్యూటీ ఎంపీడీవో సెలవు పై వెళ్ళిపోయి 20 రోజులు పై పడుతున్నప్పటికీ ఇంతవరకు ఇంచార్జి డిప్యూటీ ఎంపీడీవో నియామకం జరగలేదు. పురుషోత్తం డిప్యూటీ ఎంపీడీవో తో పాటు. నారాయణపురం,చిన్నదేవలాపురం, లింగాపురం గ్రామాలకు స్పెషల్ ఆఫీసర్ గా వ్యవహరిస్తూ ఉండేవారు. ఈ గ్రామాలలో సైతం ఇన్చార్జి స్పెషల్ ఆఫీసర్ ను నియమించలేదు. ఈ మూడు గ్రామాలలో స్పెషలాఫీసర్ లేకపోవడంతో, తమ సమస్యలను ఎవరికి చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇన్చార్జి ఎంపీడీవో లేకపోవడంతో మండలంలో పరిపాలన గాడి తప్పుతూ ఉంది. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ వెంటనే చర్య తీసుకుని ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీవో నియమించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తూ ఉన్నారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు ప్రజలు సహకరించాలి: మంత్రి టీజీ భరత్

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో రాష్ట్రంలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ



(ఎస్.ఐ.ఆర్) ప్రక్రియకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఓటరు నమోదు, సవరణల ప్రక్రియతో ప్రతి ఒక్కరికీ సంబంధం ఉందని, ఇందులో ఎలాంటి కుల, మత పక్షపాతాలు ఉండవని మంత్రి స్పష్టం చేశారు. ప్రకటనలోని ముఖ్యమైన అంశాలు: బి.ఎల్.ఓలకు వివరాలు అందించాలి: ప్రజల ఇంటి వద్దకు వచ్చే బూత్ స్థాయి అధికారులకు (బి.ఎల్.ఓ) ఓటర్లు తమ సరైన వివరాలను అందించి, ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేలా చూడాలి. మినహాయింపులు లేవు: ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ అనేది ఏ ఒక్క కులానికో, మతానికో పరిమితం కాదని, అర్హులైన ప్రతి ఒక్క పౌరుడికీ ఇది వర్తిస్తుందని మంత్రి పేర్కొన్నారు. గడువు లోగా పూర్తి చేయాలి: నిర్దేశిత కాలపరిమితి లోపే ఓటర్లు తమ వివరాలను బి.ఎల్.ఓలకు అందజేసి, ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులను సరిచూసుకోవాలని కోరారు. అధికారుల బాధ్యత: ఈ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై క్షేత్రస్థాయిలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని మంత్రి టీజీ భరత్ ఈ సందర్భంగా సూచించారు. గమనిక: అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును భద్రపరుచుకోవడానికి మరియు ఓటరు జాబితాను పారదర్శకంగా రూపొందించడానికి ఈ ఎస్.ఐ.ఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలని మంత్రి కోరారు.

## ఏ కోడూరులో తహసిల్దార్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 2 : బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న అయ్యవారు కోడూరు గ్రామాన్ని తాసిల్దార్ పద్మావతమ్మ గురువారం సందర్శించారు. సర్ కార్యక్రమంలో భాగంగా బిఎల్వోలు నిర్వహిస్తున్న పనితీరును తాసిల్దార్ పరిశీలించారు. బండి



ఆత్మకూరు మండలం కంటే ఏ కోడూరు గ్రామంలో సర్ ప్రక్రియకు సంబంధించి 10 శాతం మాత్రమే నిర్వహించడం జరిగిందని తాసిల్దార్ పేర్కొన్నారు. సర్ ప్రోగ్రాం కు సంబంధించి దరఖాస్తులయితే గ్రామంలో పంపిణీ చేశారు కానీ, ఫారాలను ఎలా పూర్తి చేయాలో అర్థం కాక నిరక్షరాస్యులు తికమక పడుతున్నారని అన్నారు. ఇక్కడ మహిళా పోలీస్ బి ఎల్ వో గా వ్యవహరిస్తూ ఉండగా, సర్ పోగ్రామ్ మందకొండి గా సాగుతుందన్న విషయం తన దృష్టికి వచ్చిందని అన్నారు. బూత్ ఆఫీసర్ కు సపోర్టింగ్ గా స్టాప్ ను నియమించడం జరిగిందని అన్నారు. సర్వే విషయంలో అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించినట్లు తాసిల్దార్ పద్మావతమ్మ వివరించారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖా పరంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అని తహసిల్దార్ హెచ్చరించారు

## తమ్ముడపల్లెలో పట్టాదారు పాసుబుక్కుల పంపిణీ




మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం తమ్మడపల్లె గ్రామంలో రైతులకు ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మహానంది తహశీల్లార్ పి.రమాదేవి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గురువారం టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, భూ హక్కుల భద్రతే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ కామేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టకై ఎమ్మెల్యేకు ఆహ్వానం



బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 2: ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికలను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ నాగప్రసాద్, కృష్ణారెడ్డి, ప్రసాద్, డిష్ రామలింగం తో పాటు పలువురు గ్రామ పెద్దలు ఎమ్మెల్యే బుడ్డా స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో కలిశారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పెద్ద దేవలాపురం గ్రామంలోని శ్రీ వరదరాజస్వామి దేవాలయంలో ఈ నెల 10 నుండి 12వ తేదీ వరకు జరిగే స్వామి వారి ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావలసినదిగా ఎమ్మెల్యే బుడ్డా ను ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు.

# జిల్లాలో పకడ్బందీగా విబిజి రాంజీ అమలు..

- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా..
- వేతన దారులకు 125 రోజులు పని దినాలు..
- ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి






పాణ్యం జులై 2 పల్లె వెలుగు : విబిజీ రాంజీ ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. గురువారం పాణ్యం మండలంలోని మార్కెట్ యార్డు నందు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎమ్మెల్యే గౌరు చరిత లు విబిజి రామ్ జి కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలనే మంచి ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విబిజి రాంజీ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది పేదలకు ఉపాధి కలుగుతోందన్నారు. నంద్యాల జిల్లాలో ఎండనకా వాననకా కష్టపడి పనిచేస్తున్న 2.50 లక్షల మంది ఉపాధి శ్రామికులు ఉన్నారని వీరు గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, పొలాల్లో గట్లు వేయడం వాగులను క్లియర్ చేయడం చెక్ డ్యామ్లలో భూగర్భ జలాలు పెంచడం లాంటి ఎన్నో మంచి పనులు చేయడం వల్ల నంద్యాల జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.

చెక్ డ్యాముల అభివృద్ధితో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం అభివృద్ధి చెందుతుందన్నారు. విబిజి రాంజీ ద్వారా100 రోజుల నుంచి ప్రస్తుతం 125 రోజుల పని దినాలు కల్పించడం జరిగిందన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40% వాటాతో కూలీలకు సమయానికి వేతనాలు చెల్లించడం జరుగుతుందన్నారు. వేతనాలు సమయానికి వచ్చేటట్లుగా వి బి జి రామ్ జి చట్టం వర్తిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎలాంటి పనులు కావాలో ప్రజలు గ్రామసభల ద్వారా అడిగినట్లయితే గ్రామ సభ తీర్మానం చేసి ఆ పనులు చేపట్టడం జరుగుతుంది. ఈ కార్యక్రమం నిర్వహణ బాధ్యత జిల్లా కలెక్టర్ మరియు డ్వామా పిడి, ఎంపీడీవో ఈ ముగ్గురి పర్యవేక్షణలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పేదలకు పనులు కల్పించడం జరుగుతుందన్నారు.

ఈ పథకం ద్వారా గ్రామాలలో పైలట్ ప్రాజెక్ట్ గా మొదట రోడ్లు వేయడం జరుగుతుంది. అలాగే రైతుల అభ్యర్థనల మేరకు పొలాల్లో రోడ్లు వేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని మన జిల్లాను మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు.

అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ గతంలో ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రస్తుతం విబిజి రాంజీ గా మార్చి పేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా చేపడుతున్న పనులు నంద్యాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయన్నారు. గ్రామాల అభివృద్ధికి సంబంధించి గ్రామ సభలో మీరు ఏ పని కావాలో కోరినట్లయితే అది మండల పరిషత్ కు వెళుతుంది వారు 14 రోజులలో ఆమోదించిన తర్వాత ఆ పని మనం చేసుకోవచ్చన్నారు.

కొత్త పనులు కావాలంటే మండల పరిషత్ జిల్లా పరిషత్ ద్వారా ఆమోదింప చేసుకోవచ్చన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ నిర్దేశించిన కొలతల ప్రకారం ఇకనుంచి వేతన దారునికి 312 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ఎమ్మెల్యే మార్కెట్ యార్డ్ ఆవరణంలో మొక్కలు నాటారు. జిల్లాలోని ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి శ్రీధర్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి రఘురాం, డ్వామా పిడి సూర్యనారాయణ, వి బి జి రాంజీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# రిజిష్ట్రేషన్ సేవా కేంద్రాలను రద్దు చేయాలనే జిఓను ఉపసంహరించుకోవాలి.

**స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు .**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. రిజిష్ట్రేషన్ సేవా కేంద్రాలను రద్దు చేయాలనే జిఓను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని స్టాంప్ రైటర్స్ అండ్ వెండర్స్ అసోసియేషన్ నాయకులు రమేష్, ఫారుక్, మాలిక్, విశ్వనాధం, శివరాం తదితరులు ఇంచార్జ్ రిజిస్ట్రార్ గోపాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వము వారు ప్రవేశ పెట్టబోవు రిజిస్ట్రేషన్ సేవా కేంద్రాలను రద్దు చేయాలని, ఇందుకై ప్రతిపాదించిన జిఓ ఎంఎస్ నెంబర్.396 ను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వీటి వల్ల ప్రజల ఆస్తులకు భద్రత లోపించడమే గాక అనేక సంవత్సరాలుగా దస్తావేజులు వ్రాసుకుంటూ దస్తావేజు లేఖరులుగా, స్టాంపు వెండర్లుగా జీవనాన్ని కొనసాగిస్తున్న దస్తావేజు లేఖర్ల జీవనోపాధికి విఘాతము కలిగే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందన్నారు. ఈ విషయములను గురించి రాష్ట్ర వ్యాప్తంగా వున్న దస్తావేజు లేఖర్లు, స్టాంపు వెండర్లు నిరసనలు చేస్తున్న నేపథ్యములో ఈ రోజు నుండి నంద్యాల జిల్లా పరిధి దస్తావేజులేఖరులు స్టాంపు వెండర్లు శాంతియుతంగా నిరసనలు ప్రారభించారని, కావున ఈ విషయాలను ప్రభుత్వము వారు దృష్టిలో వుంచుకొని జిఓ ఎంఎస్ నెంబర్ 396ను రద్దు చేయాలని, రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటుపరము కాకుండా ఆపాలని, ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని, రిజిస్ట్రేషన్ డిపార్టుమెంటునే నమ్ముకొని దస్తావేజు లేఖరులుగా, స్టాంపు వెండర్లుగా కొనసాగుతూ కుటుంబాలను పోషించుకుంటున్న మమ్ములను మా కుటుంబాలను ఆదుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్టాంప్ రైటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారి 'నిత్విక' హంతకురాలిని కఠినంగా శిక్షించాలి: విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్‌పర్సన్ పార్వతమ్మ

- మంత్రులకు వినతిపత్రాలు సమర్పణ
- బాధిత విశ్వబ్రాహ్మణ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో పులివెందుల నియోజకవర్గం, లింగాల మండలం, లోపత్నుతల గ్రామంలో నాలుగేళ్ల చిన్నారి నిత్వికను అత్యంత కిరాతకంగా హత్య చేసిన స్వాతిరెడ్డికి యావజ్జీవ కారాగార శిక్ష పడేలా చూడాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్పర్సన్ శ్రీమతి కమ్మరి పార్వతమ్మ డిమాండ్ చేశారు. గురువారం మంగళగిరిలోని రాష్ట్ర టీడీపీ కార్యాలయంలో జరిగిన "ప్రజా పరిష్కార వేదిక" కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారి హత్య ఉదంతాన్ని తీవ్రంగా ఖండిస్తూ.. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి శ్రీ గొట్టిపాటి రవికుమార్ గారికి, అలాగే హోం శాఖ మంత్రి శ్రీమతి వంగలపూడి అనిత కార్యాలయ అడిషనల్ పీఎస్ సాయికుమార్ వారికి ఆమె వినతిపత్రాలు సమర్పించారు.

**బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి..**

బాధిత పేద విశ్వబ్రాహ్మణ కుటుంబమైన నాగవేటి రామాచారి, సుజన దంపతులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని పార్వతమ్మ కోరారు. కిరాతక హత్యకు గురైన చిన్నారి కుటుంబం తీవ్ర ఆవేదనలో ఉందని, ప్రభుత్వం తరఫున ఆ కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

**అన్యాయం జరిగితే సహించేది లేదు!**

"కూటమి ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాలకు ఎక్కడ అన్యాయం జరిగినా సహించేది లేదు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు మా కార్పొరేషన్ తరఫున అండగా ఉండి పోరాడతాం" అని చైర్‌పర్సన్ పార్వతమ్మ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు తిరువళ్ళూరు పద్మావతమ్మ, కర్రి శేషగిరిరావు (చిన్నా), మోతటక వీరాచారి, తునికిపాటి శివ, కొత్తపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొని బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ఓ మనిషి మాటలు వద్దు ఆచరణే ఆయుధం

పల్లె వెలుగు:మనిషి అనుకున్న విజయాలుసాధించాలంటే తీసుకునే సరైన నిర్ణయాలు మెరుగైన అలవాట్లపైఆధారపడిఉంటాయి.ప్రతి వ్యక్తి జీవితంలో గెలవాలి అని కోరుకుంటాడుగెలుపు కొరకు ఏమి చేయాలోఆది చేయడు సాకులు వెతుకుతాడు ధైర్యంగా ముందుకు సాగడుమనం ఏంమాట్లాడుతున్నాంఅనే దానికంటే రోజు ఏమి చేస్తున్నాం అనేదే ముఖ్యంఎందుకంటే మన చేతలే మన నిజమైన ఆలోచనలు మిగతావన్నీ పై పై మాటలే ఓ మనిషిమాటల మూటలు విప్పకు సొల్లు కబుర్లతో కాలయాపన చేయకు చెల్లని రూపాయికి గీతలెక్కువ చేతగాని వానికి మాటలెక్కువ కోటలు దాటే పలుకులు ఎందుకు?చేతల్లో నీ సత్తా చాటని నాడునీ పెదవుల సప్పుడు వ్యర్థం ఆకాశం దాకా అబద్ధపు హామీలునీటిపై రాతలౌతాయి సుమాఆచరణలో పెట్టని ఆ శ యా లు న్నీ వి శ్వా స నీ య ం త న ం దెబ్బతీస్తాయి.ఎడారిలో ఎండమావులు అవుతాయి.గొప్పలు చెప్పుకుంటే కీర్తి రాదుపనియే దైవంగా భావించి సరైన టైంలో సరైన ప్రణాళికతోకష్టపడి పనిచేస్తేనే గుర్తింపు వస్తుంది.స్ఫూర్తిగా నిలుస్తావు.నీ ప్రవర్తన నీ కార్యశీలత నిన్ను చరిత్రలో నిలుపుతుంది చెప్పేవాడికి వేదికలు వేలైనా ఉంటాయి.చెప్పడం సులభం అమలుచేయడం కష్టంచేసేవాడిక మాత్రమే విజయాలు దక్కుతాయి.వట్టి మాటల వెల్లువ వరద లాంటిదిసత్కార్యాల చలవ అమృతం లాంటిదిమాటల గారడితో మనుషులను గెలువలేం.సంఘ సంస్కర్త గురజాడఅప్పారావు రాసిన దేశమును ప్రేమించుమన్నా దేశభక్తి గేయంలోని వట్టి మాటలు కట్టి పెట్టోయ్గట్టి మేలు తలపెట్టివోయ్ సొంత లాభం కొంత మానుకు పొరుగు వాడికి తోడుపడవోయ్ అన్నవాక్యను స్ఫూర్తిగాతీసుకొని జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలి.నిజాయితీ గల పనులతో హృదయాలను రంజింపచేయు విమర్శల వేడికి వెరగకసాగిపో నీనిశ్శబ్దమే నీ గెలుపుకు జవాబు ఇస్తుంది.గొప్పలు చెప్పుకుంటే కీర్తి రాదు కష్టపడి పని చేస్తే గుర్తింపు వస్తుంది.మాటలు కాలంతో కరిగిపోతాయి.నువ్వు చేసే మంచి పనులే చరిత్రలో మిగిలిపోతాయి.మాటలు కాదు చే త లు ము ఖ్య ం . అ దే నీ వ్య క్తి త్వా ని కి నిదర్శనం.ఈరోజునీప్రయాణం మొదలుపెట్టునీ గమ్యాన్ని నీశ్రమతోగెలిచిచూడు

ఓ మనిషి మాటలు వద్దు
సమాజ ఉన్నతికి పాటుపడే
చేతలు ముద్దు ఆచరణే
ఆయుధం కావాలిపట్టుదలతో
ప్రగతి పురోగతియే నీ హద్దై
అభివృద్ధికి దిక్సూచి కావాలి
నేదునూరి కనకయ్య రచయిత
కాలమిస్ట్ కరీంనగర్.



# అక్రమార్కుల ఇష్టారాజ్యం

## మొరుసుకు భలే గిరాకీ





బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూలై 2 : అక్రమార్కుల ఇష్టారాజ్యం రాజ్యమేలుతూ ఉంది. ఎవరైతే మాకేంటి? అన్న ధోరణిలో అక్రమార్కులు యదేచ్ఛగా, బహిరంగంగా మొరుసును తరలిస్తూ సొమ్ము చేసుకుంటూ ఉన్నారు. అక్రమ తవ్వకాల కారణంగా భవిష్యత్తులో తమ గ్రామాలకు ముప్పు ఉంటుందని ప్రజలు మొత్తుకుంటున్నప్పటికీ ఎవరూ లెక్క చేయడం లేదు. గురువారం బండి ఆత్మకూర్ మండల పరిధిలో ఉన్న భోజనం గ్రామ వంతెన సమీపంలో జెసిబి ని ఏర్పాటు చేసి అక్రమంగా మొరుసును రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గత రెండు రోజులుగా 10 ట్రాక్టర్లకు పైగా భోజనం గ్రామ సమీపం నుండి రామాపురం గ్రామానికి మొ రుసును తరలించే ప్రక్రియ కొనసాగుతూ ఉంది. ఎలాంటి అనుమతులు లేకుండానే పెద్ద ఎత్తున భోజనం గ్రామం వద్ద త్ర వ్వకాలు జరుగుతున్నప్పటికీ అధికారులు ఎవరూ కూడా ఇటువైపు తొంగి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తూ ఉంది. మురుసును అక్రమంగా తరలిస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని, గ్రామ సహజ వనరులను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.అక్రమ తవ్వకాల కారణంగా భూగర్భ జలాల మట్టం తగ్గిపోయే ప్రమాదం ఉంటుందని విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు. గ్రామాలలో సహజ వనరులు ఉన్నప్పటికీ వాటిని వినియోగించుకోవడంలో తమకు అధికారం లేకుండా పోతూ ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బండి ఆత్మకూరులో మొరుసు విషయంలో ఇదే పరిస్థితి కొనసాగుతూ ఉంది. గ్రామస్థాయి నాయకులు ఒకరికి తెలియకుండా ఒకరు అక్రమంగా మొరుసును తరలించుకుంటూ తమ స్వార్థ ప్రయోజనాలకు వినియోగించుకుంటూ ఉన్నారు. అదేమని ప్రశ్నిస్తే మాకు అనుమతి ఉంది, తోలుకొని హక్కు ఉంది అంటూ వాదనలు చేస్తున్నారు. చిన్నపాటి ప్రజలు మొరుసును తోలుకునేందుకు ప్రయత్నాలు చేస్తే వారిని ఆదిలోనే అడ్డుకుంటున్నారు. సహజ వనరులను వినియోగించుకోవడంలో మాకు హక్కు లేదా అంటూ సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వారు తోలుకునే సమయంలో అక్కరకు రాని నిబంధనలు , మాదాక వచ్చేసరికి అడ్డు వస్తున్నాయా అంటూ చర్చించుకుంటున్నారు.

# నేర నియంత్రణ, ప్రజల భద్రతే లక్ష్యం.

- రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్
- లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు... ఏటీఎంల వద్ద గట్టి నిఘా
- రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం



పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో ప్రజల భద్రత శాంతిభద్రతల పరి రక్షణ కోసం విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహి స్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగం గా నేరాల నియంత్రణకు అనుమా నాస్పద వ్యక్తులు వాహనాలను తనిఖీ చేస్తూ, ప్రజల్లో భద్రతాభా వాన్ని పెంపొం దించే చర్యలు చేపడుతున్నా రు .కర్నూలు, ఎమ్మిగనూ రు, పత్తికొండ, ఆదోని సబ్‌డివిజన్ల పరిధిలో పోలీసులు కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ నిర్వ హించారు. కర్నూలు నగరంలో కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో బ్లూ కోల్ట్స్, క్యూఆర్టీ పోలీసు బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టాయి. నగరం లోని పలు లాడ్జీలలో ఆకస్మిక తనిఖీలు



నిర్వహించడంతో పాటు ఏటీఎంల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు.అదేవిధంగా రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమాన్ని నిర్వ హిస్తూ వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు ప్రజలు పోలీసులకు సహ కరించాలని, ఎక్కడైనా అను మానాస్ప ద వ్యక్తులు లేదా అనుమానాస్పద ఘ టనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయ ల్-112 లేదా డయల్-100కు సమాచారం ఇవ్వాలని సూచిం చారు.

# మహానంది క్షేత్రంలో గోశాలకు ఫ్యాన్లు బహుకరణ



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో భక్తుడు గోశాలకు ఫ్యాన్లను విరాళంగా అందజేసినట్లు ఆలయ పర్యవేక్షకులు అంబటి శశిధర్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ కు చెందిన వేమవరపు వెంకట రవికుమార్ ఫ్యాన్లను భక్తితో సమర్పించినట్లు తెలిపారు. క్షేత్రంలోని గోశాల గోవులకు సంరక్షణ కోసం వినియోగిస్తున్నట్లు చెప్పారు.

# బి-సూపరింటెండెంట్‌గా పదోన్నతి పొందిన ఆర్. రంగస్వామిని అభి నందించిన.



పల్లెవెలుగు కర్నూలు క్రైమ్. కర్నూలు రేంజ్ డీఐజీ కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వ హిస్తున్న ఆర్. రంగస్వామి బి-సూప రింటెండెంట్‌గా పదోన్నతి పొంది జిల్లా పోలీసు కార్యాలయం కర్నూలుకు బదిలీ అయిన సందర్భంగా గురు వారం కర్నూ లు ఎస్పీ విక్రాంత్ పాటిల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆర్.రంగస్వా మికి అభినందనలు తెలియజేసి నూతన బాధ్యతల్లోనూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు.

# వర్షాల కోసం దేవరగట్టులో మహా వరుణ యాగం




హోళగుంద, జూలై 2 (పల్లె వెలుగు): వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం సుభిక్షంగా ఉండాలనే సంకల్పంతో కర్నూలు జిల్లా దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి సన్నిధిలో జూలై 11, 12, 13 తేదీల్లో మూడు రోజుల పాటు వరుణ యాగం నిర్వహించనున్నారు.

ప్రముఖ వేద పండితులు బెల్దోన రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో ఈ మహా యాగం జరగనున్నట్లు టీబీ డ్యాం రైతు సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎల్ఎల్‌సీ డిస్ట్రిబ్యూటర్ వన్ చైర్మన్ సమ్మతగేరి తప్పెట రామిరెడ్డి గురువారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు, జలాశయాలు నిండాలని, పంటలు బాగా పండాలని, రైతుల జీవితాల్లో సంతోషం నెలకొనాలనే ఆకాంక్షతో వరుణ యాగాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ యాగంలో భక్తులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి సన్నిధిలో జరగనున్న ఈ మూడు రోజుల యాగంలో ప్రత్యేక పూజలు, హోమాలు, వేద మంత్రోచ్చారణలతో కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# హోళగుందలో ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు

హోళగుంద పల్లె వెలుగు జులై :02 హోళగుంద మండలంలోని హెబ్బటం గ్రామంలో ఉన్న






జిల్లా పరిషత్ పాఠశాల, స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటశాల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధానం, తాగునీటి సౌకర్యాలు, రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు ఆహార భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మీరాజు, ఎంఈఓలు కబీర్ సాబ్, శోభారాణి, కేజీబీవీ ప్రత్యేక అధికారి దివ్యభారతి దేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన



ఎమ్మిగనూరు పల్లె వెలుగు జూలై 2 ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధి, గోనెగండ్ల మండలం, వేముగోడు గ్రామంలో జరిగిన చి॥ విజయభాస్కర్ మరియు చి॥సౌ॥ పరిమళ ల వివాహ మహోత్సవానికి వైఎస్సార్సీపీ కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు కె.ఆర్. మురహరి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వేముగోడు గ్రామంలోని ఎ.బి.యం. చర్చి నందు వైభవంగా జరిగిన ఈ వివాహ వేడుకలో ఆయన పాల్గొని, నూతన వధూవరులను (ప్రేమర సుశీలమ్మ, ప్రేమర భాస్కర్ ప్రథమ పుత్రుడు విజయభాస్కర్ కె. ఎస్తేరమ్మ, కె. సుధాకర్ తృతీయ పుత్రిక పరిమళ) దుశ్శాలువాతో సత్కరించి, అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వధూవరుల కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు ఆయన తన హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు వైఎస్ఆర్సిపి గోనెగండ్ల మండల కన్వీనర్ వేమగోడు కృష్ణారెడ్డి శ్రీ కిరణ్ కుమార్ పరమేష్,సూర్య, నిఖిల్ తదితరులు కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బీట్ రూట్ జ్యూస్‌ను అసలు రోజూ ఎంత మోతాదులో తాగాలి..?

# ఏ సమయంలో తాగితే మంచిది..?

బీట్ రూట్ మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ అందుబాటులో ఉంటుంది. బీట్‌రూట్‌ను కొందరు వేపుడు చేస్తారు. కొందరు కూరగా చేసుకుని తింటే కొందరు సలాడ్ రూపంలో తింటారు. బీట్‌రూట్‌ను తినడం వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. బీట్ రూట్‌లో నైట్రేట్స్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. బీట్‌రూట్‌ను నేరుగా తినడం ఇష్టం లేకపోతే దాన్ని జ్యూస్‌గా చేసుకుని రోజూ తాగవచ్చు. రోజూ కనీసం 100 ఎంఎల్ మోతాదులో బీట్‌రూట్ జ్యూస్‌ను తాగితే చాలు, అనేక లాభాలు కలుగుతాయి. బీట్ రూట్ జ్యూస్‌ను సాధారణంగా ఉదయం సేవిస్తే మంచిది. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. శరీరానికి పోషకాలు లభిస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు. వ్యాధుల నుంచి బయట పడతారు.

### గుండె ఆరోగ్యానికి..



బీట్ రూట్ జ్యూస్‌ను తాగడం వల్ల శరీరానికి నైట్రేట్స్ లభించి మన శరీరంలో అవి నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. ఇవి బీపీని తగ్గిస్తాయి. రక్త నాళాలను ప్రశాంతంగా మారుస్తాయి. దీని వల్ల రక్త



సరఫరా మెరుగు పడుతుంది. బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో మేలు చేస్తుంది. దీని వల్ల గుండె ఆరోగ్యం సైతం మెరుగు పడుతుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. బీట్ రూట్ జ్యూస్‌ను తాగితే అందులో ఉండే నైట్రేట్స్ మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారి మన శరీరంలోని కణాలకు ఆక్సిజన్ సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో కణాలకు ఆక్సిజన్ సరిగ్గా సరఫరా అవుతుంది. ఫలితంగా శరీర శక్తి సామర్థ్యాలు పెరుగుతాయి. నీరసం, అలసట తగ్గుతాయి. శారీరక శ్రమ చేసేవారికి, వ్యాయామం చేసే వారికి బీట్ రూట్ జ్యూస్ ఎంతో మేలు చేస్తుంది. దీని వల్ల శరీరానికి మళ్లీ చురుకుదనం వస్తుంది. మళ్లీ ఎలాంటి అలసట లేకుండా పని చేయగలుగుతారు.

### షుగర్ సమస్యకు..

బీట్ రూట్‌లో బీటాలెయిన్స్, ఫ్లేవనాయిడ్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి గుండె పనితీరును మెరుగు పరుస్తాయి. శరీరంలో అంతర్గతంగా వచ్చే వాపులను తగ్గిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి నుంచి బయట పడేస్తాయి. దీని వల్ల గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్ రూట్ చాలా తక్కువ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువను కలిగి ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. కనుక ఈ జ్యూస్‌ను తాగితే రక్తంలో షుగర్ లెవల్స్ నెమ్మదిగా పెరుగుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ జ్యూస్ ఎంతగానో



మేలు చేస్తుంది. దీన్ని తాగడం వల్ల శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ అదుపులో ఉంటుంది. బీట్ రూట్‌లో అధికంగా ఉండే బీటాలెయిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. వాపులకు గురికాకుండా చూస్తాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నుంచి బయట పడవచ్చు.

### ఏ సమయంలో తాగాలి..?

బీట్ రూట్‌లో ఉండే బీటాలెయిన్ అనే సమ్మేళనం వల్ల లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్ రూట్ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే సేవించాలి. వ్యాయామం చేసేవారు, శారీరక శ్రమ చేసేవారు తమ పనులకు ఒక గంట ముందు ఈ జ్యూస్‌ను తాగితే మేలు జరుగుతుంది. బీపీ ఉన్నవారు ఈ జ్యూస్‌ను రోజుకు 200 ఎంఎల్ వరకు తాగవచ్చు. కానీ బీట్ రూట్ జ్యూస్‌ను అధికంగా సేవిస్తే విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక అలాంటి వారు ఈ జ్యూస్‌కు దూరంగా ఉండాలి. బీపీ ఉన్నవారు ఉదయం ఈ జ్యూస్‌ను సేవించాలి. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. ఇలా బీట్ రూట్ జ్యూస్‌ను తాగడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

---

## ఎండు కొబ్బరిని తినడం వల్ల ఎన్ని లాభాలు కలుగుతాయో తెలుసా..?

## రోజూ ఎంత మోతాదులో తినాలంటే..?

ఎండు కొబ్బరిని మనం తరచూ వంటల్లో వేస్తుంటాం. దీంతో కూరలు చక్కని రుచి, రంగును కలిగి ఉంటాయి. ఎండు కొబ్బరిని స్వీట్ల తయారీలోనూ ఉపయోగిస్తుంటారు. ఎండు కొబ్బరితో తయారు చేసే స్వీట్లు ఎంతో రుచిగా ఉంటాయి. ఎండు కొబ్బరిలో అనేక ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ కొబ్బరిలో ఫైబర్, మినరల్స్ కూడా ఉంటాయి. దీని వల్ల మన శరీరానికి పోషణ లభిస్తుంది. ఎండు కొబ్బరిలో మీడియం చెయిన్ ట్రై గ్లిజరైడ్స్ (%వీజుం%) ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. రోజూ ఎండు కొబ్బరిని నేరుగా కూడా తినవచ్చు. దీంతో అనేక లాభాలను పొందవచ్చు. ఎండు కొబ్బరిని తినడం వల్ల అందులో ఉండే లారిక్ యాసిడ్ శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

### %జీర్ణ వ్యవస్థకు..

ఎండు కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉంటుంది. అందువల్ల దీన్ని తింటే రోజూ మనకు కావల్సిన ఫైబర్ సులభంగా లభిస్తుంది. దీని వల్ల మలబద్ధకం తగ్గుతుంది. ఎండు కొబ్బరి ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. దీని వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఎండుకొబ్బరిలో ఉండే ఎంసీటీలు లివర్‌లో శక్తిగా మార్చబడతాయి. కనుక దీన్ని తింటే శరీరానికి తక్షణమే శక్తి లభిస్తుంది. శరీర మెటబాలిజం పెరుగుతుంది. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు, అథ్లెట్లకు మేలు జరుగుతుంది. ఎంత పనిచేసినా అలసట, నీరసం రావు. శరీరంలో శక్తి స్థాయిలు అధికంగా ఉంటాయి. ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. ఎండు కొబ్బరిలో అనేక రకాల మినరల్స్ ఉంటాయి. ఇందులో ఉండే మాంగనీస్ ఎముకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. మెటబాలిజం పెరిగేలా చేస్తుంది.

### రక్తం వృద్ధి చెందేందుకు..

ఎండు కొబ్బరిలో అధికంగా ఉండే కాపర్ రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. ఎర్ర రక్త కణాలు నిర్మాణం అయ్యేలా చేస్తుంది. మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. ఎండు కొబ్బరిలో ఉండే ఐరన్ మనల్ని ఉల్లాసంగా మార్చి ఉత్తేజంగా ఉండేలా చేస్తుంది. నీరసం, అలసటను తగ్గిస్తుంది. ఎండు కొబ్బరిలో



సమృద్ధిగా ఉండే ఫైబర్ వల్ల మనం తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీని వల్ల షుగర్ లెవల్స్ పెరగకుండా ఉంటాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా ఎండు కొబ్బరిని తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

### ఎంత తినాలి..?

ఎండు కొబ్బరి ఆరోగ్యకరమే అయినప్పటికీ దీన్ని రోజూ మోతాదులోనే తినాల్సి ఉంటుంది. రోజుకు 2 టేబుల్ స్పూన్ల వరకు అంటే 15 నుంచి 30 గ్రాముల మేర తినవచ్చు. దీన్ని బెల్లంతో కలిపి తింటే ఇంకా మంచిది. దీని వల్ల పోషకాలను అధికంగా పొందవచ్చు. తురిమిన ఎండుకొబ్బరిలో క్యాలరీలు అధికంగా ఉంటాయి. కనుక ఎండు కొబ్బరిని తినదలిస్తే నేరుగా తింటేనే మంచిది. ఎండు కొబ్బరిలో శాచురేటెడ్ కొవ్వులు అధికంగా ఉంటాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చెబుతున్న ప్రకారం మనకు రోజుకు లభించే క్యాలరీల్లో 5 శాతం వరకు క్యాలరీలు మాత్రమే శాచురేటెడ్ కొవ్వుల ద్వారా లభించాలి. కనుక కొలెస్ట్రాల్ లేదా గుండె జబ్బులు ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు మాత్రమే ఎండు కొబ్బరిని తినాల్సి ఉంటుంది. ఎండు కొబ్బరిని ఎట్టి పరిస్థితిలోనూ చక్కెరతో కలిపి తినకూడదు.

---

## జీలకర్ర నీళ్లను రోజూ పరగడుపునే తాగితే కలిగే అద్భుతమైన లాభాలు ఇవే..!

జీలకర్ర మనందరి ఇళ్లలోనూ ఉంటుంది. దీన్ని ఎంతో కాలంగా వంట ఇంటి పదార్థంగా ఉపయోగిస్తున్నారు. జీలకర్రను రోజూ మనం వంటల్లో వేస్తుంటాం. ఇది చక్కని సువాసనను కలిగి ఉంటుంది. జీలకర్రను తినడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అయితే దీన్ని నేరుగా తినలేరు. కానీ జీలకర్రను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఉదయం పరగడుపునే తాగవచ్చు. రోజూ ఉదయం పరగడుపునే జీలకర్ర నీళ్లను ఒక కప్పు మోతాదులో తాగాల్సి ఉంటుంది. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. జీలకర్రలో కుమినాల్డిహైడ్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లు ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల మనం తిన్న ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. పరగడుపునే జీలకర్ర నీళ్లను తాగడం వల్ల అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి జీర్ణ సమస్యలు తగ్గుతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.



---

## నిద్రించేటప్పుడు ఎడమ వైపు తిరిగి పడుకోవాలా..?

## కుడి వైపు తిరిగి పడుకుంటే ఏమవుతుంది..?



రాత్రి పూట నిద్రించేటప్పుడు చాలా మంది వివిధ రకాల భంగిమల్లో నిద్రిస్తుంటారు. కొందరు కేవలం వెల్లకిలా మాత్రమే పడుకుంటారు. కొందరు బోర్లా పడుకుంటారు. కొందరు మాత్రం ఏదైనా ఒక వైపు తిరిగి మాత్రమే నిద్రిస్తారు. అయితే రాత్రి పూట కేవలం ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలని, అలా నిద్రిస్తేనే మనకు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతుంటారు. ఆయుర్వేద కూడా ఇదే విషయాన్ని సూచిస్తుంటుంది. అయితే ఇందులో నిజం ఎంత ఉంది..? రాత్రి పూట ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలా..? కుడి వైపు తిరిగి నిద్రిస్తే ఏమవుతుంది..? వంటి వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఎడమ వైపు తిరిగి నిద్రించడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### %ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే..

ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే జీర్ణాశయం, క్లోమగ్రంథి అదే వైపు ఉంటాయి కనుక గురుత్వాకర్షణ శక్తి వల్ల జీర్ణక్రియ మరింత వేగంగా కొనసాగుతుంది. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణాశయం నుంచి పేగుల్లోకి కదులుతుంది. దీంతో అజీర్తి, కడుపు ఉబ్బరం, గుండెల్లో మంట వంటి సమస్యలు తగ్గుతాయి. గ్యాస్ట్రో ఎసోఫేజియల్ రిఫ్లక్స్ డిసీజ్ (%+జు=ణ%) అనే సమస్య ఉన్నవారు కచ్చితంగా ఎడమ వైపు తిరిగి నిద్రించాలని వైద్యులు చెబుతుంటారు. ఎందుకంటే దీని వల్ల ఎంతగానో ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయం ఆహారనాళం కింద ఉంటుంది. దీని వల్ల జీర్ణాశయంలోని ఆమ్లాలు తిరిగి ఆహారనాళంలోకి రాకుండా ఉంటాయి. దీంతో %+జు=ణ% నుంచి ఉపశమనం లభిస్తుంది. మాటి మాటికీ ఆహారం వల్ల త్రేన్పులు రాకుండా ఉంటాయి.

### గుండె ఆరోగ్యానికి..

మన శరీరంలోని అతిపెద్ద రక్తనాళం అయిన అరోటా గుండెకు ఎడమ వైపు ఉంటుంది. కనుక ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే గురుత్వాకర్షణ శక్తి వల్ల శరీరానికి రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీంతో గుండెపై పడే భారం తగ్గుతుంది. అలాగే లింఫ్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తుంది. శరీరంలో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. గర్భంతో ఉన్న మహిళలు ఎడమ వైపు తిరిగి నిద్రించాలని వైద్యులు సూచిస్తుంటారు. దీని వల్ల గర్భంలో ఉన్న శిశువు భంగిమ సరిగ్గా ఉంటుంది. శిశువుకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. లివర్‌పై పడే భారం తగ్గుతుంది. తీవ్రమైన వెన్ను నొప్పి సమస్య ఉన్నవారు ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే వెన్నెముకపై పడే ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్త సరఫరా మెరుగుపడి వెన్ను నొప్పి తగ్గుతుంది.

### కుడి వైపు తిరిగితే..

అయితే ఎడమ వైపు తిరిగి మాత్రమే నిద్రించాలా.. కుడి వైపు తిరిగి నిద్రించకూడదా.. మాకు కుడివైపు మాత్రమే బాగా అలవాటు ఉంది అనుకునేవారు తమ సౌకర్యానికి అనుగుణంగా నిద్రించవచ్చు. కుడి వైపు నిద్రించడం వల్ల ఎలాంటి హాని జరగదు. కానీ %+జు=ణ% సమస్య ఉన్నవారు, గుండె ఆరోగ్యం కోసం, గర్భిణీలు ఎడమ వైపు తిరిగి నిద్రిస్తేనే మంచిదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇలాంటి సందర్భాల్లో సౌకర్యం కన్నా ఆరోగ్య ప్రయోజనాలు ముఖ్యమని వారు అంటున్నారు. ఇక కుడి వైపు నిద్రించడం అలవాటు అయిన వారు అంత త్వరగా ఎడమ వైపును మార్చుకోలేరు. కానీ అలాంటి వారు కొన్ని రోజులు కష్టపడితే ఎడమ వైపు తిరిగి నిద్రించడం పెద్ద కష్టమేమీ కాదు. కనుక ఎడమ వైపు తిరిగి నిద్రిస్తే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# మైనారిటీ సంక్షేమం-సాధికారతలి

న్యాయపాలనలో చారిత్రాత్మక పురోగతి

మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్





అమరావతి, జూలై 02. పల్లె వెలుగు:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం "స్వర్ణాంధ్రప్రదేశ్--2047" లక్ష్య సాధన దిశగా సంక్షేమం, సామాజిక న్యాయం, మైనారిటీల సాధికారత, పారదర్శక న్యాయపాలనకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ, శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.గురువారం అమరావతి లోని రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి మాట్లాడారు.గత రెండేళ్లలో మైనారిటీల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారత, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, హజ్ సేవలు, డిజిటల్ పరిపాలన, న్యాయ సంస్కరణలు, కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధి, న్యాయవాదుల సంక్షేమం, ఈ-కోర్టుల విస్తరణ వంటి అన్ని రంగాల్లో ప్రభుత్వం గణనీయమైన పురోగతి సాధించిందన్నారు.2026-27లో కూడా మైనారిటీల సాధికారత, సమాన న్యాయం, నాణ్యమైన న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు మరింత ప్రాధాన్యతనిస్తూ, ప్రతి పౌరుడికి న్యాయం, ప్రతి కుటుంబానికి సంక్షేమం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, 'స్వర్ణాంధ్రప్రదేశ్--2047' విజన్ సాధనలో ఇదే దిశగా ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు.మైనారిటీల సంక్షేమానికి రూ.16,147.23 కోట్ల భారీ బడ్జెట్లి

***2024-25 నుండి 2026-27 వరకు మైనారిటీల సంక్షేమ శాఖకు రూ.16,147.23 కోట్ల బడ్జెట్ కేటాయించగా, గత రెండేళ్లలో రూ.9,759.70 కోట్లు వ్యయం చేయబడిందని మంత్రి తెలిపారు. ఇందులో మైనారిటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు రూ.4,850.91 కోట్లు నేరుగా ఖర్చు చేయడం జరిగిందన్నారు.ప్రజా సంక్షేమ పథకాల ద్వారా లక్షలాది కుటుంబాలకు లబ్ధిలి***

ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాల ద్వారా మైనారిటీ వర్గాలకు విస్తృత స్థాయిలో ప్రయోజనం చేకూరిందన్నారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా 3.38 లక్షల మందికి రూ.3,668.74 కోట్లు, తల్లికి వందనం కింద 92,105 కుటుంబాలకు రూ.138 కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ద్వారా 67,852 మంది విద్యార్థులకు రూ.165 కోట్లు, దీపం-2 పథకం ద్వారా 12.66 లక్షల కుటుంబాలకు రూ.221.36 కోట్లు అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. అలాగే ఆటో డ్రైవర్ సేవలో, మెరైన్ ఫిషింగ్ బ్యాన్ రిలీఫ్, ఇమామ్‌లు, మౌజన్లు, పాస్టర్ల గౌరవ వేతనాలు, పిఎంజెవికె, హజ్ యాత్ర, రంజాన్, హైటీ, మైనారిటీస్ వెల్ఫేర్ డే కార్యక్రమాలకు నిధులు విడుదల చేయడంతో పాటు, సీఈడియం ద్వారా 10,543 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి మైనారిటీల సామాజిక, విద్యా, ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదన్నారు.

### విద్య ద్వారా సాధికారతకు విశేష ప్రాధాన్యంలి

విద్యే మైనారిటీల సాధికారతకు ప్రధాన సాధనంగా భావిస్తున్న ప్రభుత్వం, "తాలిమ్-ఎ-హునర్" పథకం ద్వారా 250 మంది ప్రతిభావంతులైన పేద విద్యార్థులకు రూ.6 కోట్ల వ్యయంతో కార్పొరేట్ కళాశాలల్లో ఉచిత రెసిడెన్షియల్ ఇంటర్మీడియట్ విద్యను అందిస్తోందన్నారు. అలాగే టెట్ కు 4,300 మంది, డి ఎస్ సి -2025కు 1,780 మంది అభ్యర్థులకు ఉచిత కోచింగ్ అందించగా, వారిలో 435 మంది కాల్ లెటర్లు పొందారన్నారు. అదేవిధంగా 350 మంది విద్యార్థులకు నీట్,ఎంసెట్ కోచింగ్, 7,000 మంది ఎస్ఎస్సి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉచిత వర్కుబుక్‌లు అందించడంతో పాటు, సిఈడిఎం ఆన్లైన్ స్టూడియో, మరియు సిఈడిఎం యాప్ ద్వారా ఆధునిక ఆన్‌లైన్ కోచింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు.

### వక్ఫ్ ఆస్తుల రక్షణలో చారిత్రాత్మక చర్యలు

వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, నిర్వహణలో ప్రభుత్వం కీలక విజయాలు సాధించిందన్నారు. 1,500 వక్ఫ్ సంస్థల సర్వేను పూర్తి చేయడంతో పాటు, 88 ఎకరాల వక్ఫ్ భూమిని ఆక్రమణదారుల నుంచి తిరిగి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. తొలిసారిగా 616.65 ఎకరాల వక్ఫ్ భూమికి తహసీల్దార్ల ద్వారా లీజు వేలం నిర్వహించగా, 5,028 వక్ఫ్ సంస్థల వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే వక్ఫ్ సంస్థల నిర్మాణాలు, మరమ్మతుల కోసం రూ.5.74 కోట్లు విడుదల చేసి వాటి అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు.

హజ్ యాత్రికులకు ఆదర్శవంతమైన సేవలులి

హజ్ యాత్రికులకు అత్యుత్తమ సేవలు అందిస్తూ, హజ్-2025లో 1,630 మంది, హజ్-2026లో 1,990 మంది యాత్రికులు విజయవంతంగా యాత్ర పూర్తి చేసేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. విజయవాడ ఎంబార్కేషన్‌ను ప్రోత్సహిస్తూ 2025లో 72 మందికి రూ.72 లక్షలు, 2026లో 331 మందికి రూ.3.31 కోట్లు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, లగేజీ ఆలస్యమైన 177 మంది యాత్రికులకు రూ.24.40 లక్షల నష్టపరిహారాన్ని విమానయాన సంస్థ ద్వారా ఇప్పించి యాత్రికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు.

### పీఎంజీవీకే,పీఎం వికాస్ ద్వారా మౌలిక వసతులు --నైపుణ్యాభివృద్ధి

పిఎంజెవికె కింద రూ.231 కోట్లతో మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టిన ప్రభుత్వం, 2026-27లో రూ.1,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులు అమలు చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందన్నారు. తొలి విడతలో రూ.101 కోట్లతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో మౌలిక వసతులు, 5 పాలిటెక్నిక్ కళాశాలలు, అనంతపురంలోని కేజీయన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు అదనపు భవనం నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. అదేవిధంగా పీఎం-వికాస్ పథకం ద్వారా రూ.10.60 కోట్లు సమీకరించి 1,500 మందికి నైపుణ్య శిక్షణ అందిస్తోందన్నారు.

### *ఉర్దూ భాషాభివృద్ధి -- డిజిటల్ శిక్షణకు ప్రోత్సాహం*

*ఉర్దూ భాషాభివృద్ధికి ఉర్దూ అకాడమీ ఆధ్వర్యంలో "ఆవో ఉర్దూ సీఖేన్" సమ్మర్ క్యాంపు, "సురూర్-ఎ-ఉర్దూ" మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంతో పాటు, రాష్ట్రవ్యాప్తంగా 36 కంప్యూటర్ శిక్షణా కేంద్రాల ద్వారా 8,080 మందికి శిక్షణ అందించడం జరిగిందన్నారు. అలాగే శిక్షణా కేంద్రాల ఆధునీకరణ కోసం 216 కంప్యూటర్ల కొనుగోలుకు రూ.2.75 కోట్లు వ్యయం చేస్తూ డిజిటల్ నైపుణ్యాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.*

### మైనారిటీల సంక్షేమంలో సంస్థాగత బలోపేతం

వక్ఫ్ బోర్డు, మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అకాడమీ, హజ్ కమిటీలకు చైర్మన్లు, సభ్యులను నియమించామని తెలిపారు. శ్మశానవాటికలు, ఈద్గా స్థలాల కేటాయింపు, ప్రభుత్వ ఖాజీల నియామకం, పాస్టర్ల మ్యారేజ్ లైసెన్స్ చెల్లుబాటు గడువును 3 సంవత్సరాల నుండి 10 సంవత్సరాలకు పెంచే ఉత్తర్వులు జారీ చేశామని పేర్కొన్నారు.

న్యాయపాలన బలోపేతానికి సంస్కరణలు

గత రెండేళ్లలో లా శాఖ వేగవంతమైన, పారదర్శకమైన న్యాయపాలన కోసం విస్తృత సంస్కరణలు అమలు చేయడం జరిగిందన్నారు. రూ.216 కోట్లతో కోర్టుల మౌలిక వసతుల అభివృద్ధికి అనుమతులు, 1,173 మంది మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు రూ.46.92 కోట్ల ఆర్థిక సహాయం, న్యాయ మిత్ర పథకంలో స్టైఫండ్‌ను రూ.5,000 నుంచి రూ.10,000కు పెంపు, 19 చట్టాల సమీక్ష ద్వారా 16 చట్టాల్లో వివక్షాత్మక నిబంధనల తొలగింపు, ఆంధ్రప్రదేశ్ జన విశ్వాస్ చట్టం--2026 రూపకల్పన, 10,750 ఫైళ్ల సకాల పరిష్కారం, అలాగే 70 చట్టాలు, 18 ఆర్డినెన్సుల రూపకల్పన, తెలుగు అనువాదం వంటి కీలక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు.

### న్యాయవాదుల సంక్షేమం -- కోర్టుల బలోపేతం

న్యాయవ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ, లా ఆఫీసర్ల పదవీ విరమణ వయస్సును 60 నుంచి 61 సంవత్సరాలకు, హైకోర్టు న్యాయమూర్తుల గ్రాట్యుటీని రూ.20 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచామన్నారు. అలాగే 263 మంది ప్రభుత్వ న్యాయాధికారులను నియమించి రూ.31.58 కోట్ల గౌరవ వేతనాలు చెల్లించడంతో పాటు, 86 మంది ఏజిపి ల గౌరవ వేతనాన్ని 25 శాతం పెంచడం జరిగిందన్నారు. స్పెషల్ జుడీషియల్ మెజిస్ట్రేట్ల గౌరవ వేతనం, భత్యాలు పెంచడంతో పాటు 216 పారా లీగల్ వాలంటీర్ల నియామకానికి రూ.5.91 కోట్లు కేటాయించామన్నారు. అదేవిధంగా ఈ-కోర్ట్స్ ప్రాజెక్ట్, కోర్టు నిర్వహణ, హైకోర్టు బలోపేతం కోసం మొత్తం 305 కొత్త పోస్టులను మంజూరు చేయడం జరిగిందన్నారు.

### 2026-27 లక్ష్యాలు

2026-27 సంవత్సరంలో మైనారిటీల సంక్షేమం, న్యాయపాలన, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వనుందన్నారు.పిఎంజెవికె కింద రూ.1,000 కోట్ల అభివృద్ధి పనులు, రూ.205 కోట్లతో సుమారు 30,000 మందికి నైపుణ్య శిక్షణ, సబ్సిడీతో స్వయం ఉపాధి, పీయం - వికాస్ ద్వారా 1,500 మందికి శిక్షణ, 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1,770 మంది సిబ్బంది నియామకం, కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు వంటి ప్రతిష్ఠాత్మక కార్యక్రమాలతో విద్య, డిజిటల్ నైపుణ్యాలు, న్యాయపాలన, మౌలిక వసతులు మరియు మైనారిటీల సాధికారతను మరింత వేగవంతం చేయనున్నట్లు మంత్రి తెలిపారు.ఈ సమావేశంలో లా సెక్రటరీ జి.ప్రతిభాదేవి, మైనారిటీ సెక్రటరీ బి.శ్రీధర్ పాల్గొన్నారు.

---

# విలేకరిపై రౌడీషీటర్ వీరంగం

## పోలీసుల నిర్లక్ష్యంపై 'యుజెఎఫ్' నిప్పులు!

- చర్యలు తీసుకోకుంటే జిల్లా వ్యాప్త ఉద్యమం: నీలం సత్యనారాయణ, పి. యూసుఫ్ ఖాన్ హెచ్చరిక



నీలం సత్యనారాయణ యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యు జె ఎఫ్ ) వ్యవస్థాపక అధ్యక్షులు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో సమాజంలో అరాచకాలను ఎండగట్టే జర్నలిస్టులకే రక్షణ కరువైంది. కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం సి.బెళగల్ మండల 'ప్రజాశక్తి' విలేకరి వెంకట్, ఆయన కుటుంబ సభ్యులపై రౌడీషీటర్ డానియేల్ సాగిస్తున్న వేధింపులు, దాడుల పర్వం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. రౌడీమూకల ఆగడాలను అరికట్టడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారంటూ యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

ఫిర్యాదు చేసినా కదలని యంత్రాంగం!

బాధిత విలేకరి వెంకట్ తన ప్రాణాలకు, కుటుంబానికి ముప్పు ఉందని పోలీసులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ, సదరు రౌడీషీటర్ డానియేల్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. పోలీసుల ఈ ఉదాసీన వైఖరిని యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు పి. యూసుఫ్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం, ఒక రౌడీషీటర్ పట్ల ఇంత మెతకవైఖరి ప్రదర్శించడం వెనుక ఉన్న మర్మమేమిటని వారు ప్రశ్నించారు.

"కలం పట్టిన చేతికి రక్షణ కల్పించలేనప్పుడు, ఇక సామాన్యుడి పరిస్థితి ఏమిటి? రౌడీషీటర్ల అరాచకాలకు పోలీసులు వత్తాసు పలుకుతున్నారా?"

--- యుజెఎఫ్ నేతలు

### జిల్లా వ్యాప్తంగా ఉద్యమిస్తాం!

ఇప్పటికైనా జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, విలేకరి వెంకట్ కుటుంబానికి రక్షణ కల్పించాలని యుజెఎఫ్ డిమాండ్ చేసింది. రౌడీషీటర్ డానియేల్‌ను తక్షణమే కఠినంగా శిక్షించకపోతే, జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరినీ సమీకరించి, పోలీస్ శాఖ మొద్దునిద్ర వీడేలా పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు.



పి యూసుఫ్ ఖాన్, గౌరవాధ్యక్షులు యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం కర్నూలు

---

# అభివృద్ధి బాటలో గ్రామాలు.... ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.



రుద్రవరం.పల్లె వెలుగు: కూటమి ప్రభుత్వం హయాంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం రుద్రవరం మండలంలోని డీ. కొట్టాల, టీ. కొట్టాల గ్రామాల్లో 'మన భూమా - మన ధీమా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ, ఒకప్పుడు ఫ్యాక్షన్ తో ఇబ్బంది పడిన ఈ గ్రామాలు నేడు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని, గతంలో శోభా నాగిరెడ్డి, భూమా నాగిరెడ్డి లు తెలుగుగంగ 17వ బ్లాక్ ను తీసుకువచ్చి రైతులను ఫ్యాక్షన్ కు దూరంగా ఉంచారని గుర్తుచేశారు. ఈ గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ.. మండలంలో ఉపాధి హామీ పథకం కింద రూ. 4.59 కోట్లు, 8 హెల్త్ సెంటర్లకు రూ. 3.18 కోట్లు, కల్వర్టులకు రూ. 60 లక్షలు, రోడ్లు మరియు కాలువలకు ఫేజ్-1, ఫేజ్-2 కింద రూ. 35 లక్షలు, అలాగే ఈ గ్రామంలో దాతలు విరాళంగా ఇచ్చిన స్థలంలో రూ. 32 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, సీఎంఆర్ఎఫ్ కింద రూ. 10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు వేయించిన రూ. 2.5 కోట్ల తారు రోడ్డుతో పాటు భవిష్యత్తులో మరో రూ. 60 లక్షలతో పనులు చేయనున్నట్లు వెల్లడించారు. కంటికి కనిపిస్తున్న ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపి నేతలు అయోమయంలో ఉన్నారని, వారు జాగ్రత్తగా ఉండాలని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ప్రభుత్వ పరిపాలనపై నమ్మకంతో వైసీపికి చెందిన నాగార్జున, మనోహర్, బాల నరసింహ, గుర్రప్ప, జయన్న తదితరులతో కూడిన సుమారు 10 కుటుంబాలు, చదువుకున్న యువకులు అఖిలప్రియ సమక్షంలో టీడీపీలో చేరగా, ఆమె వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ డి ఈ వెంకటరెడ్డి,తాసిల్దార్ నాగవీణ, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, వ్యవసాధికారు సుమతి, ఉపాధి ఏపీఓ గౌరీ బాయ్, విద్యుత్ ఏ ఈ రాజశేఖర్, పి ఆర్ ఏ ఈ కమల్ సాహెబ్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, టిడిపి మండల కన్వీనర్ ఎల్వీ రంగయ్య, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి, జంగా పుల్లారెడ్డి, అల్లడి చంద్రశేఖర్, నాగిరెడ్డి,బండారు బాలరాజు, చంద్రమోహన్, నారాయణరెడ్డి, పలువురు ప్రభుత్వ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com